RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:257 | శనివారం ఏప్రిల్ 18, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00



**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136




## గంజాయితో పట్టుబడ్డ ఎయిరిండియా కోపైలట్.. వెనక్కి పంపిన అమెరికా

ఎయిరిండియా కోపైలట్ ఒకరు శాన్‌ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో గంజాయితో పట్టుబడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం అతడు 'స్టాఫ్ ఆన్ డ్యూటీ' కింద ప్యాసింజర్ క్యాబిన్‌లో దిల్లీ నుంచి శాన్‌ఫ్రాన్సిస్కో వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అతడు విమానాన్ని నడపాల్సి ఉంది. ఈ క్రమంలో శానిఫ్రాన్సిస్కోలో అధికారులు చేసిన తనిఖీల్లో కోపైలట్ బ్యాగ్‌లో గంజాయి బయటపడింది. దీంతో వారు ఎయిరిండియాకు సమాచారం అందించారు. అనంతరం అమెరికా (ఖూ) అధికారులు కోపైలట్‌ను వేరే విమానంలో భారత్‌కు పంపించారు. ఏప్రిల్ 14న జరిగిన ఈ ఘటనపై డీజీసీఏకు ఎయిరిండియా ఫిర్యాదు చేసింది

## ఒక ఎంపీ లక్షల మంది సమస్యలను ఎలా వినగలరు?



- అత్యధికం: మల్కాజ్‌గిరి (తెలంగాణ) వంటి చోట్ల సుమారు 30-39 లక్షల మంది ఓటర్లు ఉన్నారు.
- అల్పం: కొన్ని చోట్ల కేవలం 60 వేల మంది మాత్రమే ఉన్నారు.
- ప్రశ్న: "ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా సమర్థంగా వినగలరు?" అని ఆయన ప్రశ్నించారు. ఓటర్ల సంఖ్య సమతుల్యంగా ఉంటేనే ఎంపీ నిధుల వినియోగం, ప్రజలకు జవాబుదారీతనం మెరుగ్గా ఉంటుందని స్పష్టం చేశారు.

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై కొనసాగిన సుదీర్ఘ చర్చ ముగిసింది. వీటిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చామని, వచ్చే ఎన్నికల్లో వీటిని అమలు చేసేలా ముందుకెళు_న్నామన్నారు. అయితే, ఇండి కూటమి సభ్యులు దీన్ని వ్యతిరేకించారని అన్నారు. "మూడు బిల్లులపై సమగ్రంగా చర్చ జరిగింది. 130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరు? నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమించాం" అని అమిత్ షా పేర్కొన్నారు.

పేజి 2లో ▶

## భారత్, పాక్ పోటాపోటీగా ఆయుధ పరీక్షలు: నోటమ్‌లు జారీ



2లో..

## హార్మ్యూజ్‌పై ఇరాన్ కీలక ప్రకటన.. నౌకల రాకపోకలకు లైన్‌క్లియర్




2లో..

పశ్చిమాసియాలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హార్మ్యూజ్ జలసంధిని పూర్తిగా తెరిచినట్లు ఇరాన్ ప్రకటించింది. అన్ని వాణిజ్య నౌకల రాకపోకలకు అనుమతించనున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వెల్లడించారు. లెబనాన్‌తో ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో ఇరాన్ నుంచి ఈ ప్రకటన వెలువడింది.



## 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

### కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వినతి

2025-26 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ ధ్యానం సేకరించాలని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, మంతంరి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. అలాగే యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వివరించారు. ఈ ధాన్యం మొత్తం కొనుగోలు చేసి తెలంగాణ రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర అంశాలపై చర్చించారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..'దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వరిధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఈ రబీ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయబోతున్నాం. వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే మద్దతు ధర డబ్బులు వారి ఖాతాల్లో వేస్తున్నాం. ఈ రబీ సీజన్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశాం.

2లో..

## నారా లోకేష్ దూకుడు..

### అభివృద్ధి, పెట్టుబడులపై ప్రత్యేక దృష్టి



అమరావతి, ఏప్రిల్ 17:
ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి దిశగా మరింత వేగంగా ముందుకు సాగుతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా పరిశ్రమల స్థాపన, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.రాష్ట్రంలో ఐటీ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు కొత్త కంపెనీలను ఆహ్వానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని లోకేష్ పేర్కొన్నారు. గ్లోబల్ కంపెనీలతో చర్చలు కొనసాగుతున్నాయని, త్వరలోనే కొన్ని కీలక పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇదే సమయంలో ప్రతిపక్షాలపై లోకేష్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలకు అవరోధాలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పారదర్శకతతో పనిచేస్తోందని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు లోకేష్ జిల్లా పర్యటనలు కొనసాగిస్తున్నారు. స్థానిక నాయకులు, అధికారులు, ప్రజలతో సమావేశమై అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షిస్తున్నారు.

పేజి 2లో ▶




## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా విధింపు,



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 17,2026:**

భీమారం గ్రామపంచాయతీ పరిధిలో ఎవరైనా వ్యక్తులు బహిరంగంగా చెత్త వేస్తే జరిమానా విధించడం జరుగుతుందని భీమారం గ్రామపంచాయతీ కార్యదర్శి పెద్దల మల్లేష్ తెలిపారు, శుక్రవారం రోజున భీమారం బస్టాండ్ వద్ద గల ఊర చెరువు కట్ట పై గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చెత్త బహిరంగ ప్రదేశాలలో వేయకూడదని బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో13 వార్డు సభ్యులు కోట రవి, 4 వార్డు సభ్యులు పూసాల కిరణ్ బాబు, కాంగ్రెస్ నాయకులు పున్నం చంద్, శ్రీనివాస్, పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 17**

కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామం లో వర్కాల లక్ష్మమ్మ మరణించడం జరిగింది మృతి చెందిన కుటుంబాన్ని కి బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోరేటి శ్రీనివాసులు, గొడుగు భానుచందర్, తాళ్ల సురేష్ గౌడ్, వర్కాల దేవయ్య, బొమ్మరోని చంద్రయ్య, వార్డ్ మెంబర్ పేరే కృష్ణయ్య , పరశురాములు, వెంకటరత్నం, సిహెచ్ నరసింహ, బచలగూర మల్లయ్య, వర్కాల వీరయ్య, దేవయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు,

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు .



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు 20 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.15 లక్షల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన వారికి తక్షణ ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి కష్టాల్లో ఉన్నా ప్రభుత్వం తమతోనే ఉందని ఆయన భరోసా ఇచ్చారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా , స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదిలాల్ ను సత్కరించిన గుర్రం కేశవులు



**జనసముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన అండే కార్ యాదిలాల్ ను ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు ఘనంగా సత్కరించారు. ఆమనగల్ పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు అండే కార్ యాదిలాలను గుర్రం కేశవులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు రమేష్, న్యాయవాదులు గణేష్. శిరీష్. శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

## ఒక ఎంపీ లక్షల మంది సమస్యలను ఎలా వినగలరు?

మొదటి పేజీ తరువాయి

**మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల ఓటర్లు..**

“మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల మందికిపైగా ఓటర్లు ఉండగా.. దిల్లీ, బెంగళూరు, గాజియాబాద్‌లో 20లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. డీలిమిటేషన్ తర్వాత ఆయా చోట్ల రెండు సీట్లు వస్తాయి. దీనివల్ల సభ్యులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. ఇన్నాళ్లపాటు సీట్లు సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే” అని కాంగ్రెస్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలని అన్నారు.

**ఉత్తరాది.. దక్షిణాది కాదు..**

“ఉత్తరాది.. దక్షిణాది.. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. దేశమంతా ఒక్కటే. ఉత్తర, దక్షిణ బేధాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు. దక్షిణమే కాదు.. కేంద్రపాలిత ప్రాంతాలకు సైతం దేశంపై అంతే అధికారం ఉంటుంది. ప్రాంతాలకు అతీతంగా ఈ సభలోని సభ్యులందరికీ సమాన అధికారం ఉంటుంది” అని అమిత్ షా పేర్కొన్నారు.

**అలా చేస్తే మద్దతిస్తారా..?**

మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా? ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50శాతం పెంచుతారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. దీనికి అమిత్ షా బదులిస్తూ.. 50శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకొని వస్తామని.. బిల్లుకు మద్దతిస్తారేమో చెప్పాలని అమిత్ షా స్పష్టం చేశారు.

## భారత్, పాక్ పోటాపోటీగా ఆయుధ పరీక్షలు:

మొదటి పేజీ తరువాయి

క్షిపణుల ప్రయోగాలు చేపట్టనున్న నేపథ్యంలో భారత్–పాకిస్థాన్‌లు ఒకేసారి నోటమ్‌లు జారీ చేశాయి. ఈ క్రమంలో అరేబియా సముద్రంలో పోటాపోటీగా ఇరుదేశాలు క్షిపణుల విన్యాసాలు జరపనున్నట్టు తెలుస్తోంది.

ఏప్రిల్ 20, తెల్లవారుజామున 3:00 గంటల నుంచి ఏప్రిల్ 21 మధ్యాహ్నం 3:00 గంటల వరకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని పాకిస్థాన్ నోటమ్ జారీ చేసింది. అలాగే భారత్ కూడా ఏప్రిల్ 22న ఉదయం 9:30 నుంచి ఏప్రిల్ 25న రాత్రి 9:30 గంటల వరకు సుదీర్ఘ కాలానికి ఈ హెచ్చరికలు జారీ చేసింది. సముద్రంపై సైనిక విన్యాసాల సమయంలో నిర్దేశించిన జోన్‌లకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని ‘నోటీసెస్ టు ఎయిర్‌మెన్’ (చీూుూవీ), ‘మారిటైమ్ అడ్వైజరీస్’ లాంటి హెచ్చరికలు జారీ చేయడం దేశాల మధ్య సాధారణంగా జరుగుతూనే ఉంటుంది. అయితే ఇరుదేశాలు ఒకేసారి ఈ నోటమ్‌లు ప్రకటించడం విశేషం.

పాక్ 200 కిలోమీటర్ల మేర ఈ జోన్‌ను ప్రకటించగా, దానికి రెట్టింపుగా భారత్ 400 కిలోమీటర్ల క్షిపణుల విన్యాసం కోసం జోన్‌ను ప్రకటించింది. అయితే సరిహద్దు దేశాలు తరచూ ఇలాంటి క్షిపణుల ప్రయోగాలు నిర్వహిస్తూనే ఉంటాయి. ఆపరేషన్ సిందూర్(ూఖఅసశీశీ) జరిగిన ఏడాది తర్వాత ఈ ఆయుధ పరీక్షలపై ప్రకటనలు వెలువడడం గమనార్హం.

## నారా లోకేష్ దూకుడు..

మొదటి పేజీ తరువాయి

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు.అలాగే, ప్రభుత్వ సేవలను మరింత వేగవంతం చేయడానికి డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని లోకేష్ తెలిపారు. ఆన్‌లైన్ సేవల విస్తరణ, పారదర్శక విధానాల అమలుతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.మొత్తంగా రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పరిపాలన, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి ఉందని నారా లోకేష్ మరోసారి వెల్లడించారు.

## హర్మూజ్‌పై ఇరాన్ కీలక ప్రకటన..

## నౌకల రాకపోకలకు లైన్‌క్లియర్

మొదటి పేజీ తరువాయి

కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఇజ్రాయెల్–లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా–ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్–ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. దీంతో పూర్తిస్థాయిలో నౌకల రాకపోకలు కొనసాగనున్నాయని తెలిపారు. ఇరాన్‌కు ధన్యవాదాలు చెప్పారు.

పడిపోయిన ముడిచమురు ధరలు

ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల కాలంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు పైనే ట్రేడవుతూ వచ్చింది. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం వల్ల దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు చేకూరుతుంది.

ఇరాన్ ప్రకటనతో అమెరికా స్టాక్ మార్కెట్ దూసుకెళ్తోంది. డౌజోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ సూచీ 1 శాతం పెరగ్గా.. ఎస్అండ్‌పీ 500 సూచీ 0.7 శాతం పుంజుకొంది. నాస్‌డాక్ కాంపోజిట్ ఒక శాతం మేర లాభపడింది. భారత్ స్టాక్ మార్కెట్‌ను ప్రతిఫలించే గిఫ్ట్ నిఫ్టీ (ఫ్యూచర్స్) సైతం దాదాపు 300 పాయింట్లు మేర లాభంతో 24,700 పాయింట్ల ఎగువన ట్రేడవుతోంది.

## 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

మొదటి పేజీ తరువాయి



కేంద్రం నుంచి తెలంగాణకు రూ.1,400 కోట్లు రావాల్సి ఉంది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆ నిధులను విడుదల చేయాలని కోరాం. కేంద్రం పోషకాహార పంపిణీ పథకాన్ని రద్దు చేసింది. ఇది సరైన విధానం కాదు’ అని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీబిజీగా సాగుతోంది. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు ఆయన ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు దక్షిణాది రాష్ట్రాల వాదనను జాతీయస్థాయిలో వినిపించేందుకు కృషి చేస్తున్నారు. ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది ముఖ్యమంత్రులను రేవంత్ సమన్వయం చేస్తున్నారు. అదే సమయంలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, పథకాలపై చర్చిస్తున్నారు.




# రహదారి ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరం.

**ప్రజలు నిత్యం సైబర్, రహదారి ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి -- ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి.**

**రహదారుల ప్రమాదాల నివారణకు అవగాహన కీలకం -- కలెక్టర్ అంకిత్.**





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న రహదారుల భద్రత వారోత్సవాలలో "అర్రైవ్ అ లైవ్" కార్యక్రమం కింద శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మరియు జిల్లాలో చోటుచేసుకున్న రహదారి ప్రమాదాలు, వాటి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. గుడ్ సమారిటన్ విధానం, త్వరలో అమలులోకి రానున్న పీఎం అర్వత్ పథకం గురించి కూడా వివరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నిత్యం సైబర్ మోసాలు మరియు రహదారి ప్రమాదాలపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంట్లో ఉన్నప్పుడు సైబర్ మోసాలపై, బయటకు వెళ్లినప్పుడు రహదారి ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసాల్లో డబ్బులు కోల్పోతే తిరిగి సంపాదించుకోవచ్చుగానీ, రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతే కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని అన్నారు. గత ఏడాది జిల్లాలో 248 మంది రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ ఉపయోగించకపోవడం వంటి కారణాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. గ్రామస్థాయిలో గ్రామసభల ద్వారా రహదారి భద్రతపై తీర్మానాలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ హైవేలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు వంటి చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా రహదారి భద్రతను పాటించాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది ప్రమాదాలను తగ్గించే దిశగా కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ "రహదారి ప్రమాదాల నివారణకు అవగాహన అత్యంత ముఖ్యమైనది. 'అర్రైవ్ అ లైవ్' కార్యక్రమం ద్వారా జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ముఖ్యంగా విద్యార్థులు, యువత ముందుకు వచ్చి సమాజంలో రహదారి భద్రతపై చైతన్యం కల్పించాలి. జిల్లాలో కేటీపీఎస్, బీటీపీఎస్, సింగరేణి వంటి పరిశ్రమల కారణంగా భారీ వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే 38 బ్లాక్ స్పాట్లను గుర్తించి, అక్కడ ప్రత్యేక చర్యలు చేపడుతున్నాము. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు తక్షణ వైద్యసహాయం అందేలా అంబులెన్స్ సేవలను బలోపేతం చేస్తున్నాము. అలాగే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ట్రాఫిక్ నియంత్రణను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నాము. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, వేగ పరిమితులు పాటించడం వంటి అంశాలను ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలి. రహదారి భద్రతను ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా తమ బాధ్యతగా భావించి సహకరించాలి."జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణలో పోలీస్ శాఖతో పాటు మున్సిపల్, వైద్య, రవాణా తదితర శాఖల సమన్వయం కీలకమని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి రోజు సుమారు 500 మందికి పైగా రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ వినియోగించకపోవడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి రహదారి భద్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు.

అనంతరం రహదారి భద్రతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే కొంతమందికి డ్రైవింగ్ లైసెన్సులు అందించారు. పూసుకుంట గిరిజన కొండరెడ్డి సమాజానికి చెందిన వారికి హెల్మెట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్, పాల్వంచ డిఎస్పి సతీష్, తాసిల్దార్ రామ్ నరేష్ ఎంపీడీవో రవీందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లికి సత్కారం..





**ఆర్థిక సాయం అందజేత నూతన వస్త్రాలు బహుకరణ**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 17**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో చదువుకు ఏ సమస్య అడ్డు కాదని నిరూపించిన సుంకరి హిమబిందు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మహబూబాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడామైదానంలో వాకర్స్ కాఫి క్లబ్ ఆద్వర్యంలో ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థిని, నడివాడ వాసి అయిన సుంకరి హిమ బిందు ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో బైపీసీ విభాగంలో 985/1000 మార్కులు సాధించగా ఆమెను వాకర్స్ ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సదానందం హాజరై మాట్లాడారు. హిమబిందులో ఉన్న టాలెంట్ గమనించి ఆమెకు ప్రత్యేకంగా బోధనతో పాటు పరీక్ష ఫీజు కూడా స్వయంగా చెల్లించి ప్రోత్సహించగా మంచి మార్కులు సాధించిందని అభినందించారు. వాకర్స్ క్లబ్ సభ్యులు పరకాల రవీందర్ రెడ్డి, వంగ రామన్న, డాక్టర్ బి. వీరన్న మాట్లాడుతూ.. హిమబిందు చిన్నప్పటి నుంచే అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నారని చెప్పారు. తన నాలుగేళ్ల వయసులోనే తండ్రి మరణించడంతో తల్లే అన్ని తానై ఆమెకు విద్యాబుద్ధులు నేర్పించిందని అన్నారు. అంతేకాకుండా పదోతరగతి తర్వాత హిమబిందుకు పెళ్లి కూడా చేయగా కూతురు కూడా జన్మించిందని పేర్కొన్నారు. అంతలోనే భర్త కూడా చనిపోయాడని ఆవేదన వ్యక్తంచేశారు. ఇటు తండ్రి, అటు భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో కూరుకుపోయిన హిమబిందు తన తల్లి ప్రోత్సాహంతో డాక్టర్ కావాలనే కాంక్షతో మానుకోట ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చేరి ప్రిన్సిపాల్ సదానందం, ఆధ్యాపకులు కలిసి ఇచ్చిన ప్రోత్సాహంతో ఇంటర్మీడియట్ ఫలితాల్లో బైపీసీ విభాగంలో 985/1000 మార్కులు సాధించి తన ప్రతిభను నిరూపించుకుందని హిమబిందును అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు తోడ్పడతామని ప్రకటించారు. ఈ సందర్భంగా హిమబిందుతో పాటు తోడ్పాటు అందించిన తల్లిని , ప్రిన్సిపల్ సదానందంలను ఘనంగా శాలువాలతో సన్మానించారు. చదువుల తల్లి హిమబిందుకు ఆర్థిక సాయంగా రూ. 27 వేల రూపాయలతో పాటు నూతన వస్త్రాలు అందజేశారు. ఇంకా రిటైర్డ్ ఏరియాసుపత్రి సూపరింటెండ్ డాక్టర్ బి. వెంకట్రాములు, రిటైర్డ్ టీచర్లు యాదగిరి, సుంకరి వెంకటేశ్వర్లు, ఆధ్యాపకులు స్వాతి, చొప్పరి శ్రీనివాస్, బాలికల పాఠశాల ఇన్చార్జి సునీత తదితరులు ప్రసంగించారు. .ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ బాద్యులు చౌడవరపు సుధాకర్, బవిరిశెట్టి నాగేశ్వరరావు, చిదిరాల శరత్ కుమార్, ముల్లంగి మోహన్ రెడ్డి, మాలె కాశీనాథ్, హేమచందర్, అబ్దుల్ ఆరీఫ్, నరెడ్ల రమేష్, ఆల్టెక్ రమేష్, పింగిళి నర్సింహ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ తాడూరు వెంకట్రాం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.

**మంచి రెడ్డి సవాల్ కు మొఖం చాటేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి.**

**మహేశ్వరం ఏప్రిల్ 17, జన సముద్రం న్యూస్:**




అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) పేర్కొన్నారు. శుక్రవారం యాచారం మండలం మేడిపల్లి గ్రామ ఫార్మా భూమి విషయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి విసిరిన సవాల్ కు కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. అవినీతికి పాల్పడ్డాము అంటూ విమర్శలు చేసి దొంగ చాటున ఢిల్లీకి పారిపోయినావని ఆయన ఎమ్మెల్యే మల్ రెడ్డి పై ధ్వజమెత్తారు. శుక్రవారం మేడిపల్లి గ్రామంలో చేపట్టిన నిరసన దీక్షలను పోలీసులు భగ్నం చేస్తూ అరెస్టు చేసి మహేశ్వరం పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు బంటి మాట్లాడుతూ.. అవినీతికి పాల్పడ్డామని ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి నీకు దమ్ము ధైర్యం ఉంటే జూన్ ఒకటవ తారీకు లోపు నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నలభై ఐదు రోజుల్లో నీవు నిరూపించకపోతే నీవు అక్రమంగా సంపాదించిన అవినీతి సొమ్మును బయటపెడతామని ఆయన హెచ్చరించారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏం ఒరగబెట్టింది లేదని ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. నీవు చర్చకు రాని యెడల నీ బినామీలపై ఉన్న భూములను మేము దున్నడం ఖాయమని ఆయన ఘాటుగా విమర్శించారు. యాచారం నిరసన కార్యక్రమంలో అరెస్ట్ అయిన నాయకులు కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఎండి హాబీబుద్దీన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాలే రమేష్, లోహిత్ రెడ్డి, పోలే శివ, తలారి సత్యనారాయణ, చందర్ నాయక్, భైరు శివ, సోమరాజు శివ, సోమరాజు శ్రీకాంత్, పాలోజు మణికంఠ, ఈగ నవీన్ రెడ్డి, దూదిమెట్ల జంగయ్య, మహమ్మద్ వీరితోపాటు వారికి సంఘీభావంగా వచ్చిన మహేశ్వరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఉపసర్పంచ్ జోరల రమేష్, మాజీ సర్పంచ్ ఆనందం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, పోతర్ల అంబయ్య యాదవ్, మాజీ కో- ఆప్షన్ మెంబర్ సయ్యద్ ఆదిల్ అలీ, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, మాజీ ఎంపిటిసి రమేష్, వార్డు సభ్యులు శ్రీశైలం, ఆజాం, పట్టణ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్ ముదిరాజ్, దుడ్డు కృష్ణ, మిద్దింటి సిద్దు, వీరి బాబు, భారత్ పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**-పంచాయతీరాజ్ మినిస్టరీయల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రామక రవీందర్**

**జన సముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 17 :(కోహెడ ప్రసాదరావు)**



చాలా కాలమునండి పెండింగ్ లో ఉన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు రామక రవీందర్ డిమాండ్ చేశారు

రాష్ట్ర జేఏసీ ఉద్యోగుల సంఘం తరపున వారి పిలుపుమేరకు పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం తరపున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు శుక్రవారం నిరసన వ్యక్తం చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించారు. పెండింగ్ డీ.ఎ.లను వెంటనే విడుదల చేయాలని, పి.ఆర్.సిని వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా మినిస్ట్రీ రియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామక రవీందర్ అన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి, ఓ. పి. ఎస్ విధానాన్ని అమలు చేయాలని, అలాగే ఉద్యోగుల పలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన క్రమంలోనే అమలు దిశగా ఆలోచించాలని ఉద్యోగుల మనోభావాలు దెబ్బ తినకుండా సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. ఉద్యోగుల మనోభావాలు దెబ్బ తినకుండా ప్రభుత్వం పరిష్కార దిశగా ప్రయత్నాలు కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉద్యోగులు ముకుమ్మడిగా నినాదాలు చేయుచూ,నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రామక రవీందర్ తో పాటు,ఉపాధ్యక్షులు దేవేందర్, ట్రెజరర్ రాజకుమార్, విద్యానాథ్ ,గౌరవ సలహాదారు చారి దయాకర్, పవన్ సూరి, కరుణశ్రీ, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం బాధ్యులు జిల్లెల్ల రాజు, రమాదేవి, బిల్లా కిషోర్ కుమార్, రాకేష్, మండల విద్యాధికారి దేవా తదితరులు పాల్గొనడం జరిగింది.

# కోతులనడుమలో బడిబాట కార్యక్రమంలో ఇంటింటి ప్రచారం

**ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 17(జనసముద్రం)**





హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వల్లభాపూర్ ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం కోతులనడుమ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది కోతుల నడుమ గ్రామంలో ఉన్నత పాఠశాల లో చదివే 11నుండి 15 సంవత్సరాల వయసు కలిగిన పిల్లల తల్లి తండ్రుల తో మాట్లాడి వారు విధిగా ప్రభుత్వ బడిలో చేరే టట్టుగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం విద్యాశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ నుండి ప్రాథమిక పాఠశాల కు, ప్రాథమిక పాఠశాల నుండి ఉన్నత పాఠశాల విద్యార్థులను పంపించడం జరుగుతుందని అదేవిధంగా బడి వయసు కలిగి ఇంకా బడి లో చేరని పిల్లలను గుర్తించడం, మధ్యలో బడి మానివేసిన వారిని గుర్తించి వారి వయసుకు తగిన తరగతి లో ప్రవేశం పొందేటట్టు అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంపూర్ణ వికాసానికి, భోధన అభ్యసన ప్రక్రియ ప్రభావ వంతంగా ఉండటానికి అనేక మౌళిక వసతులు కల్పిస్తుందని చెప్పారు. జాతీయ స్థాయిలో విద్యా పరిశోధనలో ప్రముఖ స్థానం లో ఉన్న ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి సంస్థలతో డిజిటల్ భోధనను అందిస్తుందని చెప్పారు , నవీన సాంకేతిక పద్ధతులతో సర్కారు బడులలో కృత్రిమ మేధ మీద విద్యార్థుల అవగాహన కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. విద్యార్థి కేంద్రకృతమైన ప్రయోగాత్మక, కృత్యధార భోధన పద్ధతుల మీద ఉపాధ్యాయులకు అదునాతన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థుల మానసిక ఎదుగుదల కు మానసిక వైద్యుల పర్యవేక్షణ, సలహాలు సూచనలు, శరీరక ఎదుగుదల కు నాయకత్వ శిక్షణకు విశాలమైన ఆటస్థలం, క్రీడా పరికరాలు మరియు నైపుణ్యం గల వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారని చెప్పారు. కళల పట్ల విద్యార్థుల అభిరుచుల మేరకు ఉపన్యాస, వ్యాసరచన, నృత్య పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 2000 పుస్తకాలు కలిగి అన్ని వసతులు కల గ్రంధాలయం, భౌతిక రసాయన, జీవ శాస్త్రం లో విద్యార్థులు ప్రయోగాలు చేయుటకు విస్తృతమైన ప్రయోగశాల ఏర్పాటు చేయడం జరిగింది అని చెప్పారు. పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేయడం, వారి విరామ సమయం సద్వినియోగం కావడానికి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుంది అని చెప్పారు బాల బాలికల కు విడివిడిగా మూత్రశాల లు నిర్మించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట స్వామి, రమాదేవి, కల్యాణి, వెంకట సుహాసిని, పద్మలత, శోభారాణి, ప్రేమ్ ప్రసాద్ రావు, అఖిల తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు -- అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం.





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** మణుగూరు మండలంలోని ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ మరియు అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరికి రూ. 1,00,116 చొప్పున మొత్తం 70 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అలాగే అంగన్వాడీ టీచర్లకు 45 స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీవో మున్సిపల్ కమిషనర్, ఇతర శాఖల అధికారులు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా , ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, అలాగే ఇతర నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెండ్యాల తిరుపతి కాంగ్రెస్ లోకి చేరిక

**మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో**


**ఎల్కతుర్తి ఏప్రిల్ 17(జనసముద్రం)**



ఎల్కతుర్తి మండలం జగన్నాధపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ( హుజరాబాద్ నవ్య చికెన్ సెంటర్ యజమాని) పెండ్యాల తిరుపతి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. శుక్రవారం హైదరాబాదులోని మినిస్టర్స్ క్వాటర్స్ లో జగన్నాధపూర్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు ముష్కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరగా కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజాపాలనలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పెండ్యాల తిరుపతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామినై పార్టీ విధివిధానాలకు కట్టుబడి పని చేస్తానని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తిరుపతి తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు కాగా ప్రజాపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ కు మద్దతుగా ప్రజలు పార్టీలోకి రావడం అభినందనీయమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లు ఆరేపల్లి సమ్మయ్య, ఆరేపల్లి రమేష్, వార్డు మెంబర్లు ఆరేపల్లి సమ్మయ్య, ఆరెపల్లి చిరంజీవి, పెండ్యాల కుమారస్వామి, సీనియర్ నాయకుడు మాజీ వార్డు మెంబర్లు పెండ్యాల భాస్కర్, బండి కుమారస్వామి, పెండ్యాల సామెల్, పంజాల చేటారి గౌడ్, నాయకులు కేంసారపు సంపత్, పంజాల స్వామి, యువజన నాయకులు పెండ్యాల రాజేష్, మాటూరి శ్రీనివాస్, గుండాల మధు, గూటం శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వేలం నిర్వహణ:: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రవి రాథోడ్

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్.17.**




మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో గల 104 ఫిక్స్ డే హెల్త్ సర్వీసెస్ 05 వాహనాలకు ఈ నెల 23 న వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. రవి రాథోడ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. స్వరాజ్ మజ్దా కంపెనీ కి చెందిన 05 వానాలకు ఈ నెల 23న జిల్లా కేంద్రంలోని ఆర్టిఓ కార్యాలయం ప్రక్కన గల స్థలములో వేలం నిర్వహిస్తారని, ఆసక్తి గల వారు 1000 (నాన్ రిఫండ్) జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, మహబూబాబాద్ వారి పేరు మీద డి.డి. తీసి వేలం లో పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం జిల్లా వైద్యాధికారి కార్యాలయం లో తేది.18.04.2026 నుండి 22.04.2026 వరకు ఉదయం 11 గంటల నుండి 4 వరకు సెల్ నెం.7659882067 లో సంప్రదించగలరని అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు

## ఎస్.ఎఫ్.ఐ విద్యార్థి సియా ఉలేరియా ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

**ఎస్.ఎఫ్.ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు.**

**మహబూబాబాద్: జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 17**




మహబూబాబాద్ జిల్లా లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని కాలేజీకి వెళుతున్నటువంటి 19 ఏళ్ల ఎస్.ఎఫ్.ఐ నాయకురాలు సియా ఉలేరియా పై గుర్తు తెలియని గంజాయి మత్తులో ఉన్న దుండగులు హత్యకు పాల్పడ్డారు. హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ. సమాజంలోని అసమానతలు, మహిళలు, విద్యార్థిని, విద్యార్థులు చదువుల్లో ఉన్నటువంటి సమస్యలపై నిరంతరం అతి చిన్న వయసులో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో పోరాడుతున్న హిమాచల్ ప్రదేశ్ ఎస్ఎఫ్ఐ నాయకురాలు సియా ఉలేరియా పై గంజాయి ముఖాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మాదకద్రవ్యాలు మద్యం, గంజాయి లాంటి చెడు వ్యసనాలపై ఎందుకు పకడ్బందీగా నిర్మూలించకపోతున్నారు అని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు.. దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పై గడుస్తున్నా కూడా నేటికి మహిళలకు అసలైన స్వతంత్రం రాలేదని కేంద్రంలో పరిపాలిస్తున్నటువంటి మోడీ ప్రభుత్వం జైశ్రీరామ్, భారత్ మాతాకీ జై అని చెప్పడం తప్ప మహిళలపై ఉన్నటువంటి చట్టాలను పకడ్బందీగా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ దేశం లోని మహిళలను అవమానపరుస్తున్నారని మండిపడ్డారు. సియా ఉలేరియాపై హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గుండ్ల రాకేష్ నాయకులు వరుణ్,వంశీ,నరసింహ, సందీప్,మధు విద్యార్థినిలు సంధ్య, రేష్మ, జాస్మిన్, మానస, మౌనిక, నర్మదా తదితరులు పాల్గొన్నారు..

## అగ్రకుల నాయకుల కుట్రలకు బలవుతున్న దళిత అధికారులు

**ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌పై చర్యలు అనుమానాస్పదం: బొంకూరి రాజు**

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 17 (జనసముద్రం)**




హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ప్రవీణ్ కుమార్ గారి పరిస్థితి అకస్మాత్తుగా మారడం అనుమానాస్పదంగా, దురదృష్టకరంగా ఉందని ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు పేర్కొన్నారు.మండల ప్రజల్లో ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌కు మంచి పేరు, విశ్వాసం ఉన్న విషయం తెలిసిందేనని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఎవరినీ కించపరచకుండా, ప్రతి ఒక్కరిని గౌరవంగా పలకరించి, సమస్యలు వినిపించిన వెంటనే పరిష్కారం చూపే అధికారిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు.ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా కాకుండా, నిష్పక్షపాతంగా పనిచేస్తూ ప్రతి ఒక్కరికి న్యాయం చేయడమే ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రజలను తిరస్కరించకుండా, సమస్యల పరిష్కారంలో ముందుండి సహాయం చేసే వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు.చిన్న చిన్న వ్యాపారుల మధ్య తలెత్తిన వివాదాలను సైతం సమర్థంగా పరిష్కరించడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమని, మండలంలో యువత పెడదారిన పడకుండా గ్రామాల వారీగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఇలాంటి మంచి అధికారిపై ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కావాలనే కక్షపూరితంగా సృష్టించబడినవేనని, ఆయన వద్ద ఎలాంటి తప్పు లేదని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇదివరకు కూడా ఈ పోలీస్ స్టేషన్‌లో ఇలాంటి ఘటనలు జరిగినట్లు గమనించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ నేపథ్యంలో, ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని, నిర్దోషి అయిన ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌కు న్యాయం చేయాలని బొంకూరి రాజు ప్రభుత్వాన్ని కోరారు.

## వేసవి దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 17, 2026:**





వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషంట్ రిజిస్టర్, మందుల నిల్వలు, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బ విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రిలో కొనసాగుతున్న పోస్టుమార్టం పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యను పరిశీలించి మరింత పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వంటశాలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు సౌకర్యంగా పుష్కర ఘాట్లు ఏర్పాటు చేయాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 17, 2026:**





గోదావరి పుష్కరాలు-2027 లో భాగంగా భక్తులకు సౌకర్యవంతంగా పుష్కర ఘాట్లు ఏర్పాటు చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల పుష్కర్ ఘాట్ వద్ద భక్తులకు సౌకర్యవంతమైన వసతులు కల్పించే దిశగా చేపడుతున్న పనులను తహసీల్దార్ మల్లికార్జున్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్‌పర్సన్ నాయకపు వినయ్ కుమార్, కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి. చంద్రయ్య, మాట్లాడుతూ పుష్కర్ ఘాట్‌కు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ సౌకర్యాలు విస్తరించాలని, వాహనాల రాకపోకలు సులభంగా జరిగేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఘాట్ పరిసర ప్రాంతాలలో శుభ్రత, తాగునీరు, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, దేవాలయ ప్రాంతాల్లో శుభ్రత, ఆలయ అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. అనంతరం అక్కేపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. నర్సరీ, ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్లు, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, గోశాలలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో, సమయానికి పూర్తయ్యేలా పర్యవేక్షించాలని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలో పిల్లలకు సరైన వసతులు కల్పించడంతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ.సి., సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 17 ఏప్రిల్**





టిజిఇజెఎసి రాష్ట్ర కార్యవర్గంలో తీసుకున్న నిర్ణయం మేరకు తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల ఆధ్వర్యంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై టిజిఇజెఎసి నిర్ణయించిన కార్యాచరణలో భాగంగా, 17-04-2026 (శుక్రవారం) న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కార్యాలయంలో నిరసన తెలియజేసి మెమోరండంను ఎమ్మార్వో ఆఫీస్ జమ్మికుంట లో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల మరియు ఉద్యోగ సంఘాల నాయకులు డిటియఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి, యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రవీందర్ , పి.ఆర్.టి.యు.టి.యస్ జమ్మికుంట అధ్యక్షులు పంజాల కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు రాజేంద్రకుమార్ టి.పి.టి.యఫ్ జమ్మికుంట మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కొండపాక తిరుపతి, మర్రి అవినాష్, యస్. టి.యు.టి.యస్.జమ్మికుంట మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మేడుదుల నాగరాజు, ఎండి రజాక్ పాషా , డిటియఫ్ మండల అధ్యక్షులు వేణు మాధవ్ సంపత్, ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిమల్ల బలరాం టి.ఆర్.టి.యఫ్ మండల అధ్యక్షులు గోనె కుమారస్వామి, ఇతర నాయకులు పురుషోత్తమ మూర్తి ,రాజిరెడ్డి ,రఘు, కుర్ర సమ్మయ్య, లోకిని తిరుపతి, వంశీ కృష్ణ,బి.రాజు ,తిరుపతి, డింగరి రవి కిరణ్, కుమారి, అరుణ, ఇతర ఉపాధ్యాయ మరియు ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## వెంచర్ల దరఖాస్తులు పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 17, 2026:**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూమి అభివృద్ధిలో భాగంగా వెంచర్ల ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హాజీపూర్ మండలం వేంపల్లి, మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతాలలో వెంచర్ ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులకు సంబంధించి భూమిని హాజీపూర్ మండల తహసిల్దార్ పుష్పలత, పట్టణ ప్రణాళిక అధికారి సంపత్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ నగర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వెంచర్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా ఆసుపత్రిలో హెచ్‌డీఎస్ సమీక్ష సమావేశం.






**వైద్య సేవలపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రశంసలు.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

మణుగూరు మండలంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌డీఎస్ హాస్పటల్ డెవలప్మెంట్ సొసైటీ సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ఆసుపత్రి పనితీరును సమీక్షించారు.సమావేశంలో ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, సిబ్బంది పనితీరు వంటి అంశాలపై సవివరంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం ఆసుపత్రి అందిస్తున్న సేవలను హృదయపూర్వకంగా అభినందిస్తూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్తులో ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు తాను కట్టుబడి ఉన్నానని, ప్రభుత్వ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎం. గౌరీ ప్రసాద్ , ఆర్ ఎం ఓ నరేష్ , ఎంపీడీఓ వెంకటేశ్వర్లు , మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా , సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు , లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్ , సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ , కోర్స ఆనంద్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టు ఆదేశించినప్పటికీ భార్యకు భరణం చెల్లించకపోతే శిక్ష తప్పదు.: జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 17**



మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ రఫీ శుక్రవారం సాయంత్రం సబ్ జైల్ ను సందర్శించారు. జైల్ లోని వసతులు ఖైదీ ల స్థితిగతులను పరిశీలించారు.జైల్ లోని వంటశాలను, బ్యారక్ లను తనిఖీ చేసిన న్యాయ మూర్తి ఖైదీ లకు అందుతున్న ఆహారం, వైద్య సదుపాయలపై ఆరా తీశారు. ఈ క్రమంలో కోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ భార్యకు భృతి చెల్లించక జైల్ శిక్ష అనుభవిస్తున్న ఖైదీ తో ముఖాముఖీ మాట్లాడారు. కోర్ట్ ఆదేశాలను అనుసరించకపోతే శిక్ష తప్పదని అన్నారు. జైలు శిక్ష అనుభవించినప్పటికీ భర్త చెల్లించాల్సిన భరణము మాఫీ చేయటం జరగదని అది తప్పకుండా చెల్లించాల్సిందేనని చట్టం చెప్తుందన్నారు. క్రమం తప్పకుండా కోర్టు వాయిదాలకు హాజరు కావాలని లేని పక్షంలో వారెంటు పై అరెస్ట్ చేస్తారని హెచ్చరించారు. ఫోక్సో గంజాయి వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారికి సాధారణంగా బెయిల్ లభించదని అన్నారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ శ్రీనివాస్ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి- రోడ్డు ప్రమాదాలు పై ఆరా




**జనసముద్రం న్యూస్.**

అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ను మల్టీ జోన్-1 ఐ జి ఎస్. చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు.

అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట లో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించిన ఎరైవ్ - ఎలైవ్ అవగాహనా సదస్సు కు ఆయన హాజరై తిరుగు ప్రయాణం లో అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది పనితీరును, కార్యాలయ పరిసరాలను పరిశీలించారు.

స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాలపై వివరాలు తెలుసుకుని, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణను కట్టుదిట్టం చేయాలని, ప్రమాదాల తగ్గింపు కు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అలాగే పోలీస్ సిబ్బంది ప్రజలకు సానుకూల సేవలు అందిస్తూ, సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఆయన వెంట ఎస్పీ రోహిత్ రాజు, డీఎస్పీ సతీష్ కుమార్,సీఐ నాగరాజు రెడ్డి, అశ్వారావుపేట, దమ్మపేట ఎస్ హెచ్ ఓ లు,ఎస్ఐ లు యయాతి రాజు,సాయి కిశోర్ రెడ్డి, అఖిల కానిస్టేబుల్స్ సంతోష్ సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ అవర్ లో తక్షణ సహాయం,

## మానవుని ప్రాణానికి రక్షణ: జైపూర్ ఎస్సైజి. రాజశేఖర్

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 17,2026:





వ్యక్తి ప్రాణాపాయ పరిస్థితుల్లో మొదటి గంట అయిన "గోల్డెన్ అవర్", సీపీఆర్, రహ–వీర్ ప్రాముఖ్యతపై జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జైపూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ప్రమాదం జరిగిన వెంటనే సరైన సమయంలో స్పందిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చని ఈ కార్యక్రమం ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జైపూర్ ఎస్సైజి. రాజశేఖర్, మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన తర్వాత తొలి 60 నిమిషాలు అత్యంత కీలకం. ఈ సమయంలో గాయపడిన వ్యక్తికి తక్షణ వైద్య సహాయం అందితే ప్రాణాపాయం తగ్గించవచ్చు. రక్తస్రావం ఆపడం, శ్వాస సక్రమంగా ఉండేలా చూడడం వంటి ప్రాథమిక చర్యల వలన ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. ప్రమాద బాధితులకు తక్షణ సహాయం చేసి ప్రాణాలను కాపాడిన వ్యక్తులను ప్రభుత్వం "రాహ్–వీర్"లుగా గుర్తించి ?25,000 నగదు బహుమతితో సత్కరిస్తుంది. ఈ పథకం ద్వారా ప్రజల్లో సేవాభావాన్ని పెంపొందించి, అత్యవసర పరిస్థితుల్లో ముందుకు రావడానికి ప్రోత్సహించబడుతుంది అని తెలిపారు.సిపిఆర్ చేసే విధానం పై, జాగ్రత్తలు ఎలా పాటించాలని గుండె ఆగినప్పుడు లేదా శ్వాస ఆగినప్పుడు జూ= చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చు అనే విషయంపై వ్యక్తి స్పందన, శ్వాసను ముందుగా పరిశీలించాలి, ఛాతిపై సరైన స్థానం లో, సరైన ఒత్తిడితో కంప్రెషన్స్ ఇవ్వాలి, నిమిషానికి 100--120 కంప్రెషన్స్ వేగంతో చేయాలి, శిక్షణ పొందిన వారు మాత్రమే ఎశీబ్ష్ర్‌-శీ-ఎశీబ్ష్ర ఇవ్వాలి, వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వాలి, ప్రమాద స్థలంలో గాయపడిన వ్యక్తిని అవసరం లేకుండా కదలించకూడదు. వెంటనే 108 అంబులెన్స్ సేవలను సంప్రదించాలి. రక్తస్రావం ఉంటే గట్టిగా కట్టు కట్టి నియంత్రించాలి. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించాలి అనే వివరించారు.

# ఎండల తీవ్రత... చనిపోతున్న బ్రాయిలర్ కోళ్లు...

## అటవీ ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా పడేస్తున్న వ్యాపారులు.

అశ్వాపురం మండలం:

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో బ్రాయిలర్ ఫారాల్లో పెంచుతున్న కోళ్లు భారీగా రోగాల బారిన పడుతూ చనిపోతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంట శివారులో ఈ పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.స్థానికుల వివరాల ప్రకారం, చనిపోయిన మరియు రోగాల బారిన పడిన కోళ్లను కొంతమంది వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా అటవీ ప్రాంతాల్లో



మృత్యువాత పడ్డ వందలాది కోళ్లను మొండికుంట ప్రాంతంలో గల అడవిలో పారేస్తున్న అనుమానిత వ్యాపారులు

పడేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొండికుంట సమీపంలోని పెద్ద కాలువ వద్ద గల అడవిలో వందల సంఖ్యలో కోళ్లను పడేసిన ఘటన తాజాగా బయటపడింది.ఎండల కారణంగా ఫారాల్లో సరైన సంరక్షణ లేకపోవడం, తగిన చల్లదనం కల్పించకపోవడం వల్ల కోళ్లు వేడిని తట్టుకోలేక మరణిస్తున్నాయని స్థానికులు అంటున్నారు. అయితే ఈ కోళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎవరు పడేస్తున్నారు? అన్నదానిపై స్పష్టత లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది.ఇదిలా ఉంటే, వేసవి కాలంలో ప్రజలు బ్రాయిలర్ కోళ్ల మాంసాన్ని ఎక్కువగా వినియోగిస్తుంటారు. ఈ నేపథ్యంలో రోగాల బారిన పడిన కోళ్లను మార్కెట్‌లో విక్రయించే అవకాశం ఉందన్న భయం వ్యక్తమవుతోంది. అలాంటి మాంసం వినియోగం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పర్యవేక్షణ లోపం కారణంగా ఈ తరహా ఘటనలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్న ప్రజలు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మాదిగలకు 11% రిజర్వేషన్లు కేటాయించాలి ఎమ్మార్పీఎస్ డిమాండ్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 17





శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లలో వర్గీకరణ ప్రకారం మాదిగల జనాభా ప్రాతిపదికన కనీసం 11 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది.

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ అధ్యక్షతన నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేశపాగ రామచందర్ మాదిగ మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ గతం నుంచే మాదిగల జనాభా 10--11 శాతం మధ్యలో ఉంటుందని పేర్కొంటూ వచ్చారని తెలిపారు. ఇటీవల నిర్వహించిన కుల గణన నివేదికతో ఆ విషయం మరింత స్పష్టమైందన్నారు.

అయితే, ఈ గణన పూర్తిస్థాయిలో శాస్త్రీయంగా జరగలేదని, పారదర్శక సర్వే నిర్వహిస్తే మాదిగల జనాభా మరింత పెరిగే అవకాశముందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కేటాయించిన 9 శాతం రిజర్వేషన్లను కొంతమంది మేధావులు స్వాగతించడం దురదృష్టకరమని, అది మాదిగ జాతి హక్కులను దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు.

జాతి ప్రయోజనాలను పక్కనబెట్టి పాలకుల మెప్పు కోసం పనిచేసిన వారిని మాదిగ సమాజం అంగీకరించదని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు దశలోనే మంద కృష్ణ మాదిగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

మాదిగలకు జరిగిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైనే ఉందని తెలిపారు.

తిప్పారపు లక్ష్మణ్ మాదిగ -- ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, జిల్లా ఇంచార్జ్

కేశపాగ రామచందర్ మాదిగ -- ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు

పంగ ప్రణయ్ మాదిగ -- జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే తక్షణ చర్య "గోల్డెన్ అవర్"

## ప్రజలకు అవగాహన కల్పించిన జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 17,2026:






రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమారం బస్టాండ్ వద్ద శుక్రవారం రోజున అరైవ్, అలైవ్, కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాల గూర్చి అవగాహన జైపూర్ సీఐ కె. నవీన్ కుమార్, భీమారం ఎస్సై ఏ. రాజేందర్ ప్రజలకు అవగాహన కల్పించారు, రోడ్డు భద్రత కొరకు పాటించవలసిన నియమాలు గూర్చి ప్రజలకు వివరించారు. అదేవిధంగా ఆక్సిడెంట్ జరిగిన వెంటనే తదుపరి చర్య "గోల్డెన్ అవర్" గూర్చి క్లుప్తంగా వివరించారు. భీమారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా,,వంశీకృష్ణ పర్యవేక్షణలో 108 సిబ్బంది సహాయంతో ఆక్సిడెంట్ జరిగిన వ్యక్తిని బ్రతికించటానికి చేయవలసిన ప్రథమ చికిత్స గూర్చి ప్రత్యక్ష అవగాహన కల్పించినారు అదేవిధంగా ఎవరికైన ఆక్సిడెంట్ జరిగిన వెంటనే ప్రథమ చికిత్స చేసి అతనిని ఆసుపత్రి కి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి తక్షణమే 25 వేల బహుమతి ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లు తెలియజేశారు. ప్రజలందరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పక హెల్మెట్ ధరించాలని అంతేకాకుండా బైక్ పై వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ పెట్టుకోవాలని, వాహనంలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనం నడుపరాదని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ మరియు 108 సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాయితీ గల పోలీస్ అధికారిపై కక్ష సాధింపులు!

## ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ

ఎల్కతుర్తి ఏప్రిల్ 17(జనసముద్రం)



ఎల్కతుర్తి మండలంలోని నిజాయితీ గల దళిత పోలీస్ అధికారిపై కొంతమంది నాయకులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న చర్యలను ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్కతుర్తి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ నిరుపేదలకు అండగా నిలుస్తూ ఏ సమస్యతో తన వద్దకు వచ్చిన వారినైనా చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను ఓపికగా వింటారని తెలిపారు.న్యాయం పక్షాన నిలిచి పేద ప్రజలకు సహాయం చేస్తూ కుటుంబ సభ్యుల్లా వ్యవహరిస్తూ అనేక సమస్యలను సామరస్యంగా పరిష్కరించారని అన్నారు.అలాగే నేటి యువతను సన్మార్గంలో నడిపించేందుకు ప్రవీణ్ కుమార్ పలు చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు.కానీ మండలంలోని కొంతమంది నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడి నిజాయితీగా పనిచేస్తున్న దళిత అధికారులను లక్ష్యంగా చేసుకోవడందురదృష్ట కరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటువంటి చర్యల వల్ల దళిత అధికారులు బలైపోవడం బాధాకరమని అన్నారు

# ఆర్టీవో కార్యాలయ సిబ్బందికి గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై శిక్షణ .

## డిఎంహెచ్ఓ డాక్టర్ తకారం

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



ప్రజా పాలనప్రగతిప్రణాళిక-- 99 రోజుల కార్యక్రమం మరియు రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ వీక్ (ఎరేస్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగ డాక్టర్ తుకారాం రాథోడ్ డి యంహెచ్ ఓ కొత్తగూడెం ఆర్ టి ఓ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడటంలో అత్యంత కీలకమైన గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇచ్చారు. అలాగే డ్రైవర్లు మరియు సాధారణ ప్రజలకు సీపీఆర్ (జూ= కార్డియో పల్మనరీ రెసిస్సయుటేషన్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించి, ప్రాక్టికల్ డెమో చూపించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్ ప్రోగ్రామ్ ఆఫీసర్ యం హెచ్ యన్, డాక్టర్ సుందర్ ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ మరియు ఆర్ టి ఓ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రమాద సమయంలో తక్షణ స్పందన, ప్రాణరక్షణ చర్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నర్సింగపూర్ గ్రామ కమిటీ ఎన్నిక,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 17,2026:



మంచిర్యాల జిల్లా భీమారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో శుక్రవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నెరువట్ల రాజలింగు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు అసంపెల్లి. శ్రీనివాస్, భీమారం మండల అధ్యక్షులు మంతెన. సమ్మయ్య లు హాజరై నూతన కమిటీనీ ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా నీలాల రాయమల్లు, అధ్యక్షులుగా కాసిపేట రవి, ఉపాధ్యక్షులుగా నీలాల దుర్గయ్య, నీలాల తిరుపతి, ఆకుల రవీందర్, మారుపాక రాజేష్, ప్రధాన కార్యదర్శిగా గుంటి సత్యనారాయణ, సహాయ కార్యదర్శిలుగా ఆకుదారి కొమురయ్య, దుర్గం విష్ణు, నీలాల నరేందర్, దుర్గం శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిలుగా గాదనవేణి మల్లేష్, చెవుల నరేందర్, కొత్తపల్లి నాగరాజు పెద్దల సాయి, కోశాధికారిగా నీలాల పోషం, కార్యవర్గ సభ్యులుగా చెవుల రాజ్ కుమార్, దేవేందర్ నీలాల చిన్న రాజయ్య, నీలాల పెద్దరాజయ్య, నీలాల బాపు లను ఎన్నుకున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి,

## భీమారం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన ఉద్యోగులు,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 17,2026:



ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల, పెండింగ్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున భీమారం మండల తహసిల్దార్ ఎం. సదానందం కు ప్రభుత్వ ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం భీమారం మండల అధ్యక్షులు దుర్గం చందు, మాట్లాడుతూ 2023 జూన్ నుండి పి ఆర్ సి ని అమలు చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి, అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 5 డి ఏ లను, రిటైర్మెంట్ ప్రయోజనాలు, పెన్షనర్ల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు, మహేష్, రవీంద్ర చారి, విజయ్, పాల్గొన్నారు

# మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం.

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



, ఆమనగల్ మున్సిపాలిటీ పరిదిలోని(సంకటోనిపల్లి )8వ వార్డుకు చెందిన గద్ద సాయిలు. అనారోగ్యంతో గురువారం నాడు మరణించడం అత్యంత దురదృష్టకరం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.ఈ విషయాన్ని 8వ వార్డ్ కౌన్సిలర్ ఎనమల్ల రమేష్ . ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి తలకొండపల్లి ఉప్పల వెంకటేష్ .తమ ట్రస్ట్ ద్వారా ?3000 ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా ప్రస్తుత కౌన్సిలర్ ఎనమల్ల రమేష్ 2000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెంకటయ్య, రామలింగం, మల్లేష్, నిరంజన్, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 17



కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామం లో వర్కాల లక్ష్మమ్మ మరణించడం జరిగింది మృతి చెందిన కుటుంబాన్ని కి బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోరేటి శ్రీనివాసులు, గొడుగు భానుచందర్, తాళ్ల సురేష్ గౌడ్, వర్కాల దేవయ్య, బొమ్మరోని చంద్రయ్య,వార్డ్ మెంబర్ వేరే కృష్ణయ్య, పరశురాములు, వెంకటరత్నం, సిహెచ్ నరసింహ, బచలగూర మల్లయ్య, వర్కాల వీరయ్య, దేవయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు,

# రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన పంజుగుల గ్రామ చదువుల గురుకుల విద్యార్థి రైతు బిడ్డ పర్షపాకుల నవ్య D/0 ఆంజనేయులు

కల్వకుర్తి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 17



కల్వకుర్తి మండలం లోని పంజుగుల్ గ్రామం లో పుట్టి పెరిగి ఒక ప్రభుత్వ గురుకుల కళాశాలలో చదివిన ఆడబిడ్డ నేడు రాష్ట్రస్థాయిలో ఇంటర్ ఫలితాల్లో షాబాద్ రంగారెడ్డి జిల్లా గురుకుల కళాశాలలో 987/1000 మార్కులు సాధించిన పర్షపాకుల నవ్య గ్రామానికె గొప్ప గౌరా కారణం ప్రవేట్ కళాశాలలో చదివిన విద్యార్థులకు దీటుగా మార్కులు సాధించడం పట్ల పంచుకుల గ్రామ ప్రజల తరపున హృదయపూర్వకంగా శు భాకాంక్షలు తెలిపారు దళిత బహుజన ఆడబిడ్డ పర్షపాకుల నవ్య కి మంచి భవిష్యత్తు ఉండాలని మంచి ఉద్యోగం సాధించాలని అత్యున్నత స్థాయిలో మంచి పేరు సాధించాలని పశీజుగుల గ్రామానికి మంచి పేరు తేవాలని కోరుకుంటున్నాను

## జ్యూట్ కార్మికులను ప్రోత్సహిస్తున్న జె సి ఐ



**జనసముద్రం న్యూస్, పార్వతీపురం,(విశాఖ బ్యూరో),ఏప్రిల్18**

జూట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ పార్వతీపురంలో ప్రాంతీయ కార్యాలయాన్ని కలిగి ఉంది. వారు ఈ పంట సంవత్సరానికి 1000 కిలోల లక్ష్యం తో సర్టిఫైడ్ జుట్ విత్తనాలు (తోసా రకం) రైతులకు సబ్సిడీ ధరకు కిలో. Rs.60/- కు అందించుటకు తగు ప్రణాళికలు రూపొందించారు. ఒక ఎకరా విస్తీర్ణం కు 3కిలోల విత్తనం అవసరం అవుతుంది అని చెప్పేరు.

జనపనార నాణ్యతను మెరుగుపరచడానికి మరియు జూట్ రైతులను ముఖ్యంగా తోసా జూట్‌ను పండించడానికి ప్రోత్సహించడానికి ICARE అనే ప్రాజెక్ట్‌ను కూడా వారు గత రెండు సంవత్సరాలు నుంచి ప్రవేశపెట్టారు. అదే టోసా రకం నార గతంలో మీరా క్రింద కొనుగోలు కూడా చేసారు.ఈ రకాన్ని సాగు చేసిన రైతులు పంట నుంచి వచ్చిన దిగుబడి ద్వారా వచ్చే లాభాలతో సంతృప్తి చెందారు.

కావున, కార్పొరేషన్ అధికారులు ఆర్.అరుణ్, డిప్యూటీ మేనేజర్ (మార్కెటింగ్) మాట్లాడుతూ తోసా రకాన్ని పండించేలా రైతులను ప్రోత్సహిస్తున్నారని,ఈ పంట కాలం లో మంచి విస్తీర్ణంలో జనపనార సాగు జరుగుతుందని ఆశిస్తూ, దీని కోసం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ అనుసంధానంతో జ్యూట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయం ద్వారా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వారు తెలిపారు.

## పాస్టర్ నివాసంలో కోట్ల కట్టలు షాక్ లో గ్రామ ప్రజలు




**నరసాపురం ఏప్రిల్ 17**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నియోజకవర్గం లక్ష్మనేశ్వరం గ్రామంలో నివాసం ఉంటున్న పాస్టర్ ఘంటా జాన్ బాబు నివాసంలో గురువారం రాత్రి నరసాపురం పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా ఈ తనిఖీల్లో అక్రమ నగదు బయటపడింది. 2,27,94000/- రూపాయలు అనధికారిక నగదును నరసాపురం పోలీసులు సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు వారి దృష్టికి వచ్చిన ముందస్తు సమాచారంతో నిఘాపెట్టి ఆకస్మిక తనిఖీ నిర్వహించి నగదు స్వాధీనం చేసుకున్నట్లు నరసాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ మీడియాకు వివరించారు. పాస్టర్ జాన్ బాబును నగదు గురించివివరణ అడగగా పొంతనలేని సమాధానం ఇస్తున్నాడని అందువలన నగదు సీజ్ చేసి ఐటి శాఖకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నాము అన్నారు. పాస్టర్ జాన్ బాబు కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పాస్టర్ వృత్తిలో ఉన్న ఇతనికి ఇంత అక్రమ సంపాదన ఏ విధంగా వస్తుందని కోణంలో స్థానిక ప్రజల్లో చర్చ కొనసాగుతోంది.

## ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్



**నెల్లూరు, ఏప్రిల్ 17, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

జిల్లాకార్యాలయములోని తిక్కన ప్రాంగణములో ఉద్యోగస్తుల గ్రీవేన్సును జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన శుక్రవారం నిర్వహింహారు. ఉద్యాస్తుల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవిన్యూ అధికారి విజయ కుమార్ లు ఆర్జీలను స్వీకరించారు. గత సంవత్సరం జూలై-25, 2025 సవత్సరము నుండి ప్రతి నెలా 3 వ శుక్రవారము ఉద్యోగస్తుల గ్రీవేన్సునునిర్వ హించడం జరుగుతున్నది. ఇప్పటి వరకు 4 శుక్రవారాలు ఉద్యోగస్తుల గ్రీవేన్సును నిర్వహించారు. ఇప్పటి వరకు నిర్వహించిన ఉద్యోగస్తుల గ్రీవేన్సునులో 235 పిర్యాదులు అందగా ఆందులో 172 పరిష్కారము కాగా మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు.


వచ్చిన పిర్యాదులను సంబంధిత అర్జీ దారునితో వివరంగా చర్చించి ఆయా శాఖల అధికారులకు అందించారు. త్వరితగతిన పిర్యాదులను పరిష్కరించి వివరాలు తెలియ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ లేఔట్స్ అక్రమ దందా

## తోటపల్లి గూడూరు మండలం పేడూరులో ఇంద్రప్రస్థ లేఅవుట్ అక్రమాలు

**నెల్లూరు, ఏప్రిల్ 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

17 మంది రైతులు నుంచి 23 ఎకరాల 60 సెంట్లు కొనుగోలు చేసి లేఅవుట్ వేసిన తేజు డెవలపర్స్ పట్టాలను పరిశీలించగా అందులో ఎకరాకపైగా మైనర్ బాలిక పేరుపై ఉన్నట్లు గుర్తించిన కొనుగోలుదారులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఇది సివిల్ మేటర్ తమకు సంబంధం లేదంటూ చేతులెత్తేస్తున్న వైనం



## కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని ఆశీర్వదించిన క్రైస్తవ మత పెద్దలు.




**నెల్లూరు, ఏప్రిల్ 17, స్టేట్ రిపోర్టర్, స్టేట్ ప్రతినిధి**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ని గురువారం కలిసిన క్రైస్తవ మత పెద్దలు అనంతరం నూతనంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియచేసి ఆశీర్వదించిన క్రైస్తవ మత పెద్దలు.

## గిరిజన యువతి యువకులకు గొప్ప అవకాశం

**నెల్లూరు, ఏప్రిల్ 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లా లోని నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు గాజ, ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ, ITI, పాలిటెక్నిక్, దీజూ, వీజూ పూర్తి చేసిన వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశలకొరకుఎదురుచూస్తున్న వారికి నెల్లూరు నగరములోని జయభారత్ హాస్పిటల్ నందు 26-04-26 ఆదివారం ఉదయం 10 గంటలకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడమైనది. సదస్సు లో పాల్గొనేవారు వారి వారి సర్టిఫికెట్లు తీసుకొని రావాలి.సదస్సులో స్కిల్ డెవలప్మెంట్, కోచింగ్ సెంటర్ల టీచర్లు పాల్గొని మార్గదర్శనం చేస్తారు. కావున ఈ అవకాశాన్ని నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు ఉపయోగించుకోవాలని కోరుతున్నాము.

మీరు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు 8919397758,9440208028,9949517021,పాట్లూరి శ్రీనివాసులు, కార్యదర్శి, యానాధుల హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, నెల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు.

## నియోజకవర్గ ప్రజల ప్రతీ సమస్యను పరిష్కరిస్తాం:-పొత్తూరి రామరాజు




**నరసాపురం ఏప్రిల్ 17 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదికగా గ్రీవెన్స్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ వేదిక ద్వారా నియోజకవర్గానికి చెందిన ప్రజలు మరియు పార్టీ కార్యకర్తల నుండి ఇళ్ల స్థలాలు మరియు పెన్షన్లు తదితర సమస్యలపై వినతులు, ఫిర్యాదులు, అభ్యర్థనలు స్వీకరించబడినాయి.

స్వీకరించిన ప్రతి సమస్యను సవివరంగా పరిశీలించి, వాటికి తగిన పరిష్కారం దిశగా సంబంధిత అధికారులతో వెంటనే సంప్రదింపులు జరిపి, ప్రతి సమస్య పరిష్కారానికి కార్యాచరణ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి మాజీ ఏఎంసి చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, నరసాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ 31వ వార్డు మాజీ కౌన్సిలర్ పాలూరి నరసింహారావు బాబ్జీ, నరసాపురం పట్టణ టిడిపి అధ్యక్షురాలు రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచన శ్రీ పద్మ, నరసాపురం మండల టిడిపి అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మొగల్తూరు మండల టిడిపి అధ్యక్షులు గుబ్బల నాగరాజు, సొసైటీ అధ్యక్షులు సంధి నరసింహారావు, జిల్లా కార్యదర్శి భూపతి నరేష్, జిల్లా కార్యదర్శి బాలం ప్రతాప్, జిల్లా కార్యదర్శి తిరుమల శెట్టి నాగేశ్వరావు, మరియు బస్వాని నాగమణి, బొమ్మి రాజేశ్వరి, బొర్రా చిన్నాయమ్మ, చీకట్ల కనకదుర్గ, షేక్ హుస్సేన్, పట్నాల జగన్మోహన్, జట్ల నాగేశ్వరావు, మౌలాలి ఖాన్, జక్కం కాశీ, పడవల సత్యనారాయణ, తిరుమాని అర్జునరావు, దొంగ పద్మారావు, కడిమి ప్రవీణ్, నాగిడి రాంబాబు, నక్క ఆనంద్ బాబు, నాట్ర నరేష్, చెల్లబోయిన వాసు, పెంటపాటి గంగాధర్, సాకేటి వెంకట రమణ, దొంగ మురళి, బుంగ రమేష్, దాసరి సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్





**నెల్లూరు, ఏప్రిల్ 17, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

జిల్లాకార్యాలయములోని తిక్కన ప్రాంగణములో ఉద్యోగస్తుల గ్రీవేన్సును జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన శుక్రవారం నిర్వహింహారు. ఉద్యాస్తుల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవిన్యూ అధికారి విజయ కుమార్ లు ఆర్జీలను స్వీకరించారు. గత సంవత్సరం జూలై-25, 2025 సవత్సరము నుండి ప్రతి నెలా 3 వ శుక్రవారము ఉద్యోగస్తుల గ్రీవేన్సునునిర్వ హించడం జరుగుతున్నది. ఇప్పటి వరకు 4 శుక్రవారాలు ఉద్యోగస్తుల గ్రీవేన్సును నిర్వహించారు. ఇప్పటి వరకు నిర్వహించిన ఉద్యోగస్తుల గ్రీవేన్సునులో 235 పిర్యాదులు అందగా ఆందులో 172 పరిష్కారము కాగా మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. వచ్చిన పిర్యాదులను సంబంధిత అర్జీ దారునితో వివరంగా చర్చించి ఆయా శాఖల అధికారులకు అందించారు. త్వరితగతిన పిర్యాదులను పరిష్కరించి వివరాలు తెలియ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా పెంచలకోన బ్రహ్మోత్సవాలు : మంత్రి ఆనం

- సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ దర్శన ఏర్పాట్లు
- అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలి
- బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఫెస్టివల్ కమిటీని నియమించాం
- సభ్యులందరూ బాధ్యతగా భక్తులకు సేవ చేయాలి
- త్వరలోనే రాష్ట్ర పండుగగా పెంచలకోన బ్రహ్మోత్సవాలను ప్రకటిస్తాం
- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి




**నెల్లూరు, (పెంచలకోన,) ఏప్రిల్ 17 :**
**జనసముద్రం జిల్లా ప్రతినిధి**

పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రిఆనంరామనారాయణ రెడ్డి సూచించారు.

శుక్రవారం వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణతో కలిసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 27వ తేదీ నుంచి మే 3వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల కోసం అన్ని శాఖలు ముందుగానేసిద్ధంగాఉండాలనిమంత్రి ఆదేశించారు.

ఈ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం ప్రశాంతంగా జరిగేలా క్యూలైన్లు, బారికేడింగ్,ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. స్త్రీ శక్తి పథకం వల్ల మహిళా భక్తుల సంఖ్య పెరిగే అవకాశమున్నందున ఆర్టీసీ అధికారులు అధిక సంఖ్యలో బస్సులు నడపాలని ఆదేశించారు. విద్యుత్, పోలీస్, ఫైర్, మెడికల్, ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీ శాఖల అధికారులు భక్తుల అవసరాల మేరకు అన్ని సదుపాయాలు కల్పించాలని, అగ్నిమాపక వాహనాలు, 108 అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. భక్తులకు తాగునీరు, అన్నదానం సౌకర్యాలు కల్పించడంతో పాటు నిరంతర వైద్య సేవల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

హనుమంతుని సేవ, గరుడ సేవ, కళ్యాణ ఉత్సవం రోజుల్లో భక్తులకు ఉచితంగా లడ్డూ ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కాణిపాకం, శ్రీశైలం, శ్రీకాళహస్తి, మాలకొండ, కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాల తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ. 832 కోట్లు మంజూరు చేసినట్లు, టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ. 750 కోట్లతో ఐదువేలకుపైగా భజన మందిరాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నిబద్ధతతో పనిచేస్తున్నారని, ఈనెల 16న రాష్ట్ర సచివాలయంలో సుమారు మూడు గంటలకు పైగా దేవాదాయ శాఖపై సీఎం సమీక్షించి ఆలయాల అభివృద్ధికి కీలకమైన ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు.

పెంచలకోన శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి ఇటీవల రూ. 6.50 కోట్లు మంజూరు చేసినట్లు, బ్రహ్మోత్సవాల అనంతరం పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణంపై కూడా ఇంజనీరింగ్ అధికారులు, ఆగమ పండితులతో సంప్రదించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎన్నడూ లేని విధంగా బ్రహ్మోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. మంత్రిసహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయంతో పాటు లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని కూడా పునర్ నిర్మించాలని కోరుతూ మంత్రి కి లేఖను అందించినట్లు సామాన్య భక్తులకు మంచి దర్శన భాగ్యం కల్పించాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు.

తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రి, ఎమ్మెల్యేకు వేద పండితులు, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

ఈ సమావేశంలో నెల్లూరు ఆర్డీవో అనూష, దేవాదాయ శాఖ ఆర్జేసి ఆజాద్, జిల్లా దేవాదాయ శాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, ఫెస్టివల్ కమిటీ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లకి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నానో మెటీరియల్స్ మరియు క్యారెక్టరైజేషన్ అంశంపై నిపుణుల ఉపన్యాసం ఘనంగా నిర్వహించబడింది.




**మైలవరం, ఏప్రిల్ 17,**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ మరియు ఫ్రెష్మన్ ఇంజినీరింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో "నానో మెటీరియల్స్ సింథసిస్ మరియు క్యారెక్టరైజేషన్" అంశంపై నిపుణుల ఉపన్యాసం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూజీసీ -బీఎస్ఆర్ ఫ్యాకల్టీ ఫెలోగా సేవలందిస్తున్న ప్రొఫెసర్ ఎన్. సత్యనారాయణ , నానోసైన్స్ అండ్ టెక్నాలజీ రీసెర్చ్ ల్యాబొరేటరీ (ఎన్ ఎస్ టీ ఆర్ ఎల్ ), ఫిజిక్స్ విభాగం, పాండిచ్చేరి యూనివర్సిటీ నుండి పాల్గొన్నారు. ఆయన నానో మెటీరియల్స్ రంగంలో జరుగుతున్న తాజా అభివృద్ధులు, వివిధ సింథసిస్ పద్ధతులు మరియు లిథియం-అయాన్ బ్యాటరీలలో వాటి వినియోగాలపై సమగ్రంగా వివరించారు.

అలాగే ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఎన్. వెంకటరామయ్య అసోసియేట్ ప్రొఫెసర్ (రీసెర్చ్) కార్యక్రమానికి హాజరై తమ పరిశోధనా అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. రమేష్ రెడ్డి గల్, డీన్ (రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్) డా. ఎస్. పిచ్చి రెడ్డి , మరియు ఫ్రెష్మన్ ఇంజినీరింగ్ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ & కోఆర్డినేటర్ డా. టి. సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈ ఉపన్యాసంలో నానో మెటీరియల్స్ క్యారెక్టరైజేషన్ పద్ధతులు, వాటి ప్రాముఖ్యత మరియు భవిష్యత్ పరిశోధన అవకాశాలపై విశదీకరించారు.

ఈ కార్యక్రమం విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఎంతో ప్రయోజనకరంగా నిలిచింది.

## పెంచలకోనలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటన



**నెల్లూరు, ఏప్రిల్ 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ తో కలిసి పెంచలకోన ఆలయాన్ని దర్శించుకున్న మంత్రి ఆనం ఘన స్వాగతం పలికిన ఆలయ వేద పండితులు, అధికారులు శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి, ఆదిలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి, ఎమ్మెల్యే గురువారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం కు హాజరైన మంత్రి ఆనం, ఎమ్మెల్యే రామకృష్ణ

## ఒంటిమిట్ట ఎంఈఓ-1 గా ఉదయగిరి వీరశేఖర్



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 17:**

ఒంటిమిట్ట మండల ఎంఈఓ-1 గా ఉదయగిరి వీరశేఖర్ శుక్రవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు . బి కోడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం గా పనిచేస్తున్న ఆయనకు ఇంచార్జి ఎంఈఓ-1 గా బాధ్యతలు ఇచ్చారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఎంఈఓ బి లావణ్య అనారోగ్య కారణాల రీత్యా రిలీవ్ అయ్యారు. ఈ నేపథ్యంలో వీర శేఖర్ బాధ్యతలు చేపట్టారు.

## పొందుగల లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ 104 వైద్య సేవలు తనిఖీ చేసిన పి సందీప్ కుమార్.



**మైలవరం ఏప్రిల్ 17: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

మైలవరం మండలం పొందుగల గ్రామపంచాయతీలో గల పొందుగల ఆయుష్ మాన్ ఆరోగ్య మందిర్ నందు104 వైద్య సేవలు తనిఖీ చేసిన తిరువూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఆపరేషన్స్ పి.సందీప్ కుమార్.
104 మెడికల్ క్యాంపు తనిఖీ చేయడం జరిగింది104 సేవలు గురించి నేరుగా పేషెంట్లు అడిగి తెలుసుకుని,104 ఆరోగ్య రథం సిటిజన్ హెల్త్ కార్డ్స్ అందచేసారు.ఈ కార్యక్రమంలో చంద్రాల మెడికల్ ఆఫీసర్ డా.యోచన మరియు ఎం ఎల్ హెచ్ పి ప్రియదర్శిని మరియు ఎ ఎన్ ఎం శాంతి ,ఆశ వర్కర్స్ లావణ్య,కరుణ,కోటేశ్వరమ్మ, 104 సిబ్బంది అలేఖ్య, ప్రసాద్ పాల్గొనడం జరిగింది

## పుట్టగుంట గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు అంగన్వాడి సిబ్బంది.



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం ఏప్రిల్.17.**

నందివాడ మండలంలోని పుట్టగుంట గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు గర్భిణీ స్త్రీ బాలింతలు పిల్లలు తీసుకోవలసిన సమతుల ఆహారం గురించి వివరించారు కుటుంబములో పురుషుని యొక్క పాత్ర పిల్లల పట్ల తగిన శ్రద్ధ వహించాలని

తెలియచేశారు స్థానికంగా దొరికే కొన్ని రకాల వస్తువులతో కొన్ని రకాల బొమ్మలను తయారు చేసి అంగన్వాడీకేంద్రములో ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మహాలక్ష్మి తేజశ్రీ రత్నకుమారి ఆరోగ్య సిబ్బంది ప్రియాంక అనూష ప్రసన్న భవానీ పాల్గొన్నారు

## వరి ధాన్యానికి గిట్టుబాటు ధర ఏది? రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి.

**నెల్లూరు,( ముత్తుకూరు) ఏప్రిల్ 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

రైతు పండించిన వరి ధాన్యానికి కూటమి ప్రభుత్వ పరిపాలనలో గిట్టుబాటు ధర ఎక్కడ ఉందని రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం ఆయన సర్వేపల్లి నియోజకవర్గంలోని మనుబోలు మండలం పరిధిలో గొట్లపాలెం, పిడూరుపాలెం గ్రామాల్లో పర్యటన చేశారు.
ఈ సందర్భంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనలో అన్ని వర్గాల్లోఅసంతృప్తి, నిరాశ ఉందన్నారు. సూపర్ సిక్స్ పేరుతో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదన్నారు. రైతులు దళారులకు ధాన్యం అమ్మిన తర్వాత మార్కెట్లో రేటు పెరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు.



అధికారులు ఇప్పుడే మేల్కొని ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మాజీ మంత్రి విమర్శించారు. గత వైకాపా పరిపాలనలోనే పేదలకు ఇళ్ల స్థలాలు, నివాస గృహాలు ఏర్పడినట్లు మాజీ మంత్రి పేర్కొన్నారు. కూటమి పరిపాలనలో ఏమీ లేదని అన్నారు.
ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమలలో ముగిసిన 'జనగణన 2026-27' శిక్షణ తరగతులు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 17 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల ఎంపీడీవో కార్యాలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న జనగణన 2026-27 శిక్షణ తరగతులు శుక్రవారంతో విజయవంతంగా ముగిశాయి.

**స్వీయ గణనపై ప్రత్యేక శిక్షణ**

శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా మూడవ రోజు "స్వీయ గణన" అంశంపై ప్రత్యేకంగా తరగతులు నిర్వహించారు. క్షేత్రస్థాయిలో గణన చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాంకేతిక అంశాలపై సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.
ఈ ముగింపు కార్యక్రమంలో మండల స్థాయి ఉన్నతాధికారులు పాల్గొని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఫీల్డ్ ట్రైనర్లు తాడికొండ రాంబాబు, ఎం. బాల సురేష్, టెక్నికల్ అసిస్టెంట్ కె. ప్రభాకర్ గణన ప్రక్రియపై వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది గ్రామ సిబ్బంది, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



శిక్షణ అనంతరం అందరూ కలిసి 'సేవాభావ ప్రతిజ్ఞ' చేయడంతో మూడు రోజుల కార్యక్రమం అధికారికంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ జె.వి. సుబ్బారావు,మండల అభివృద్ధి అధికారి పి.వి.వి. ప్రకాష్ , డిప్యూటీ తహాశీల్దార్ది దుర్గా మహాలక్ష్మి , మండల విద్యాశాఖ పి. వెంకటరావు , హార్టికల్చర్ అధికారి అమర్నాథ్ ,అగ్రికల్చర్ ఆఫీసర్ చెన్నకేశవులు , ఏపిఎం ఎం. అరవిందమ్మ , ఐ సి డి ఎస్ సూపర్వైజర్టి. మరియమ్మ , తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డలకు సాయం,ఈ రుణం తీర్చుకోలేనిది

**- పీ4లో భాగంగా సీఎస్ఆర్ నిధులతో సహకరిస్తున్న ప్రతి కంపెనీకి రుణపడివుంటాం**
**- రూ.31.40 లక్షలతో సౌత్ ఇండియా కృష్ణ ఆయిల్ అండ్ ఫాట్స్ కంపెనీ ఎస్టీ కాలనీల్లోని అంగన్ వాడీ కేంద్రాలకు అవసరమైన పరికరాలు అందించడం అభినందనీయం**
**- అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతి గిరిజన బిడ్డ కష్టపడి చదువుకుని మంచి భవిష్యత్తు పొందాలి**
**- మనుబోలులో అంగన్ వాడీ కేంద్రాలకు వస్తువుల పంపిణీ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**నెల్లూరు, ఏప్రిల్ 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

సౌత్ ఇండియా కృష్ణ ఆయిల్ అండ్ ఫాట్స్ కంపెనీ ఆధ్వర్యంలో మనుబోలు, పొదలకూరు,
వెంకటాచలం మండలాల్లోని ఎస్టీ కాలనీల 69 అంగన్ వాడీ కేంద్రాలకు వస్తువుల పంపిణీ
ఒక్కో అంగన్ వాడీ కేంద్రానికి రూ. 26,500 విలువైన వస్తువుల అందజేత
సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా రూ.31.40 లక్షలతో వస్తువులు అందించిన సౌత్ ఇండియా కృష్ణ ఆయిల్ అండ్ ఫాట్స్ కంపెనీ



అంగన్ వాడీ కేంద్రాలకు అందిన వస్తువుల్లో టీవీలు, గ్యాస్ స్టవ్ లు, కుక్కర్లు, కుర్చీలు, ఆట వస్తువులు, మ్యాట్లు, ప్లేట్లు, గ్లాసులు, స్పూన్లు తదితరాలు
పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ
అత్యంత పేదరికంలో ఉండే గిరిజన బిడ్డలు వెళ్లే అంగన్ వాడీ కేంద్రాలకు సౌత్ ఇండియా కృష్ణ ఆయిల్ అండ్ ఫాట్స్ కంపెనీ మంచి వస్తువులు అందించడం అభినందనీయం గిరిజనుల అభ్యున్నతికి సీఎస్ఆర్ నిధులతో సహకరిస్తున్న అన్నికంపెనీలకు మేం రుణపడివున్నాం
ఇప్పటికే సెయిల్ తో పాటు పామాయిల్ కంపెనీలన్నీ ఒక్కో గిరిజన కాలనీని దత్తత తీసుకున్నాయి



కోట్లాది రూపాయల నిధులతో సెయిల్ కంపెనీ అనేక కార్యక్రమాలు చేపడుతోంది
అదానీ కృష్ణపట్నం పోర్టు కూడా మేజర్
పంచాయతీలైన ముత్తుకూరు, కృష్ణపట్నం దత్తత తీసుకుంది
ఆ గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అన్ని వసతులు కల్పించడంపై అదానీ ఫౌండేషన్ ప్రత్యేక దృష్టి పెట్టింది
ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల కోసం అమలవతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను మన ప్రాంతంలోని చల్లా యానాదుల కోసం అమలు చేయాలని కోరుతున్నాం
ఈ అంశాన్ని పార్లమెంటులోనూ ప్రస్తావించాలని మన ఎంపీలను సైతం కోరాం.వారు కూడా సానుకూలంగా స్పందించారు

## రాజుపాలెం కేజీబీవీ నందు మెగా ఆరోగ్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్

**(జనసముద్రం)( నాయక్) (రాజుపాలెం )**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కళాశాల నందు పై అధికారుల ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ డాక్టర్ కాంచన డాక్టర్ స్వర్ణలత ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు మెగా ఆయుర్వేద వైద్య శిబిరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి వేసవి కాలంలో వడదెబ్బ, నీరసం నుంచి తప్పించుకోవడానికి ప్రతిరోజూ 3-4లీటర్ల నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలి. , పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చు.

**ముఖ్యమైన వేసవి జాగ్రత్తలు:**

హైడ్రేషన్: దాహం వేయకపోయినా తరచుగా నీరు తాగాలి, నిమ్మరసం, కొబ్బరి నీరు, సబ్జనీరు రాగి



జావా సంకటి మజ్జిగ మరియు ఒక గ్లాస్ నీటిలో నిమ్మకాయ రసం చిటికెడు ఉప్పు కొంచెం కండ చక్కెర కలుపుకొని త్రాగవలెను
ఆహారపు అలవాట్లు: సులభంగా అరిగే, తేలికపాటి ఆహారం తినాలి. పుచ్చకాయ, కర్బూజా, దోసకాయ వంటి జలశాతం ఉన్న పండ్లను ఆహారంలో చేర్చుకోవాలి.
వస్త్రధారణ: లేత రంగులో ఉండే కాటన్ దుస్తులు ధరించాలి.
ఎండలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియపరిచారు: డాక్టర్ కాంచన డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ కడుపులో నొప్పి నెలసరి సమస్యలు రక్తహీనతవాటి నివారణ గురించి తెలియపరిచినారు వడదెబ్బ లక్షణాలు (తలతిరగడం, నీరసం) కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అని తెలియపరచి వైద్యులు విద్యార్థినిలకు టీచర్లకు మరియు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు చర్మ వ్యాధులకు స్త్రీల సంబంధించిన వ్యాధులకు ఆయుష్ మందులను ముఖ్య అతిథి కేవీఎల్ నరసింహారావు ఎం ఈ ఓ . జ్యోతిర్మయి ప్రిన్సిపాల్ , సుమ ఏఎన్ఎం టీచర్లు ఆధ్వర్యంలో ఆయుర్వేద మందులను 216 మంది విద్యార్థినిలు మరియు సిబ్బందికి పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎస్ లక్ష్మీనారాయణ కాంపౌండర్ జిలాని ఎంఎన్ఓ ఆయుష్ సిబ్బంది మరియు లక్ష్మీ ప్రసన్న ఎస్కేశనాజ్ మంజువాని కె ఎస్తేర్ లెక్చరర్స్ ఉపాధ్యాయులు మొదలగు వారు పాల్గొన్నారు

## గర్భిణీ స్త్రీల ఆరోగ్య అవగాహన శిబిరం విజయవంతం.





**కుక్కునూరు ది 17 ఏప్రిల్ 2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

కుక్కునూరు మండలంలో గల మండల సమైక్య కార్యాలయం నందు, ఐసిడిఎస్ కుకునూరు ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీల కోసం పోషకాహార



మరియు ఆరోగ్యం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .
ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పై ప్రాముఖ్యత, ప్రోటీన్లు విటమిన్లు ఐరన్ క్యాల్షియం అధికంగా ఉండే ఆహారం తీసుకునే విషయంలో సూచనలు, ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవడంపై అవగాహన, రోజుకి 7 నుండి 8 గంటలు విశ్రాంతి తీసుకోవాలని, యోగా వాకింగ్ వంటి తెలుగు పార్టీ వ్యాయామాలు చేయాలని, మద్యపానం ధూమపానం వంటి దుర్వేశనాలు జంక్ ఫుడ్ లు తగ్గించాలని, మానసిక ప్రశాంతత కోసం ధ్యానం చేయాలని, ప్రమాద సమయాలలో నొప్పులు రక్తస్రావం తల తిరగటం ఉంటే లక్షణాలు కనబడితే వెంటనే వైద్యులను సంప్రదించాలని, జన్మించే శిశు వు ఆరోగ్యంగా ఉండాలంటే దానికి తల్లి ఆరోగ్యం చాలా ముఖ్యమని కావున తల్లి ప్రతినిత్యం పోషకాహారం తీసుకోవాలని వైద్యులు సూచించిన సూచనల మేరకు మందులు ఉపయోగించాలని, తద్వారా ఆరోగ్యవంతమైన శిశువులు జన్మించడానికి దోహదం చేసిన వారమవుతామని గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమం ఐసిడిఎస్ సిడిపిఓ అనంతలక్ష్మి సూచనలు మేరకు సూపర్వైజర్ లక్ష్మి కుమారి ఆధ్వర్యంలో, ఏపీఎం భానుమతి సహకారంతో నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండల తాసిల్దార్ రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిసెట్టి నాగేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిసెట్టి యుగంధర్, బిజెపి ధార్మికసెల్జిల్లా కన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు, తెలుగుదేశం సీనియర్ నాయకులు రమణ రాజు, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ తదితర కూటమి నాయకులు, అంగన్వాడి కార్యకర్తలు, ఐకెపి వెలుగు మహిళలు పాల్గొన్నారు.

## మన ఊరి బడి పిలుస్తోంది

**జనసముద్రం ఎమ్మిగనూరు న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 17**

ఎమ్మిగనూరు మండల పరిధిలోని మాసుమాన్ దొడ్డి గ్రామంలో లిమన ఊరి బడి పిలుస్తోంది
ఎమ్మిగనూరు మండల పరిధిలోని మాసుమన్ దొడ్డి గ్రామంలో మన ఊరి బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శాంతి రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంని చేపట్టి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మన ఊరి బడి పిలుస్తోంది కార్యక్రమంనీ ఉద్దేశించి ప్రధానోపాధ్యాయుల వారు కొన్ని విషయాలు మాట్లాడం జరిగింది
మన ఊరి బడి పిలుస్తోంది కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలలు యొక్క మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం మరియు విద్యార్థులను ఆకర్షించడం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమం
లక్ష్యం: రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడం మరియు విద్యార్థులను చేర్పించేలా ప్రోత్సహించడం




కీలక అంశాలు: స్కూల్ భవనాలు రిపేర్లు, మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యము, తరగతి గదుల ఆధునికరణ, మరియు డిజిటల్ విద్యనుఅందించేటువంటి12రకాల సదుపాయాలను అమర్చడం.
ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకునాణ్యమైనవిద్యను అందించడంతోపాటు పిల్లలను బడికి రప్పించేలా ఉపాధ్యాయులు, అధికారులు ప్రచారం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతిరాజు తెలియచెప్పారు
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతిరాజు, ఉపాధ్యాయులు ఇందిరమ్మ,మరియుఅంగన్వాడీసిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దవాగు ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరి..

- పునర్నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించాలి.....
- ప్రభుత్వానికి పట్టని విలీన మండలాల గోడు....
- బీడుగా మారిన వేల ఎకరాల భూములు...
- నేటి పాదయాత్ర భవిష్యత్తు పోరాటాలకు పునాది...
- ప్రభుత్వాలకు పోరాటాలతో బుద్ధి చెబుతాం...
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య....





వేలేరుపాడు, 17 ఏప్రిల్ 2026,
జనసముద్రం ప్రతినిధి మణికంఠ.

పెద్దవాగు ప్రాజెక్టు పునర్నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలోని అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి సమీపంలో గల పెద్దవాగు ప్రాజెక్టు నుండి వేలేరుపాడు మండల తహసీల్దార్ కార్యాలయం వరకు 21 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను పెద్దవాగు ప్రాజెక్టు వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. గుజ్జుల ఈశ్వరయ్యతో పాటు,జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, పాదయాత్రకు నేతృత్వం సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ చైతన్య,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, స్థానిక,జిల్లా, ఉభయ రాష్ట్రాల సిపిఐ బృందం పెద్దవాగు ప్రాజెక్టు పునర్నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ అగ్రభాగాన నిలిచి పాదయాత్రలో పాల్గొన్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఆద్యంతం పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ వేలాది ఎకరాల పంటలు ఎండిపోతున్నా, వేలాది కుటుంబాలు దాహానికి అల్లాడిపోతున్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు నేరపూరిత నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దవాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం 1970లో సిపిఐ పోరాటాలు ఆందోళనలు సాగించిన నేపథ్యంలో 1977లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారని తెలిపారు.ప్రాజెక్టు నిర్మాణంతో 20వేల ఎకరాల భూమికి సాగునీరు,30 గ్రామాలకు తాగునీరు అందిస్తూ ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీరుస్తుందన్నారు.రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 7 మండలాలను ఆంధ్ర రాష్ట్రంలో కలుపుకున్న పాలకులకు వారి బాగోగులు చూసుకోవలసిన బాధ్యత లేదా..? అని ఈశ్వరయ్య ప్రశ్నించారు.

2024 జూలైలో ఊహించని వరదరావడంతో గట్లు తెగి గండి పడిందన్నారు. వేలాది మంది ప్రజలు రైతులు నిరాశ్రయులు అయ్యారని, అప్పటినుండి ప్రజలు ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రతినిధులు చుట్టూ తిరుగుతూ రెండు సంవత్సరాలుగా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలు గగ్గోలు పెడుతున్నా కూటమి ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు.ఈ ప్రాంత ప్రజలు, గిరిజన కుటుంబాలు పెద్దవాగు ప్రాజెక్టుపై ఆధారపడి వ్యవసాయం చేస్తూ వేలాదిమంది వ్యవసాయ కూలీలకు ఉపాధి చూపిస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు.అలాంటి ప్రాజెక్టు ఆవశ్యకత తెలిసి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.పట్టెడన్నం పెట్టే ప్రాజెక్టు నుండి చుక్కనీరు రాక ఈ ప్రాంతంలో వేరే పని లేక మండల ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ ప్రాజెక్టులు నిర్మాణానికి వేలకోట్లు కేటాయిస్తున్నానని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని పెద్దవాగు ప్రాజెక్టు పునర్నిర్మాణంలో ఎందుకు మీన మేషాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు.2024 లో ప్రాజెక్టుకు గండిపడి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని అయితే తాత్కాలిక మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకున్నారని ఎద్దేవా చేశారు.అయితే నేటికీ పూర్తిస్థాయిలో పునర్నిర్మాణానికి ప్రయత్నించకపోవడం దుర్మార్గం అన్నారు.గిరిజనులను ఉద్ధరిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు మొసలి కన్నీరు కారుస్తారని, అయితే ప్రాజెక్టు పరిధిలో ఉన్న గిరిజనుల, ప్రజల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఈ ఘటనతో వ్యక్తమవుతుందన్నారు.పాలకులు తక్షణం మేలుకోవాలని, ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం ఉభయతెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రిలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఇరువురు సమన్వయం చేసుకొని 82 శాతం ఆంధ్ర,18 శాతం తెలంగాణ ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో రైతుల కష్టాలు తెలియని ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా భవిష్యత్తు పోరాటాల ద్వారా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. పెద్దవాగు ప్రాజెక్టు పునర్ నిర్మించే వరకు ఈ ప్రాంత ప్రజలకు, రైతులకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని భరోసా కల్పించారు.సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ పెద్ద వాగు ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రంలో ఉండటం,దాని ఆయకట్టు ఆంధ్రలో ఉండటం వలన సమస్యను పరిష్కరించకుండా ఉభయ రాష్ట్రాల పాలకులు కాలయాప చేస్తున్నారని విమర్శించారు. వరదలకు వచ్చినప్పుడల్లా ఈ ప్రాంత ప్రజలు, రైతులు భయం గుప్పెట్లో బతుకులీడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దవాగు ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో రెండు పంటలతో పచ్చగా కళకళలాడేభూములు ఎడారిని తలపిస్తున్నాయన్నారు. అధిక ఆయ కట్టు కలిగిన ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి తక్షణం సమస్యను పరిష్కరించాలన్నారు. జీవనాధారం కోల్పోయి ఆంధ్రాలోని వేల కుటుంబాలు రోడ్డున పడకముందే ప్రాజెక్టును పునర్ నిర్మించాలని డిమాండ్ చేశారు.సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ పెద్దవాగు ప్రాజెక్ట్ ఈ ప్రాంత ప్రజలకు వరమని తెలిపారు.ప్రాజెక్టులో సిల్ట్ తీయని కారణంగా 2024 జూలై లో ప్రాజెక్టుకు గండి పడి ప్రజలకు, రైతులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం రూ.3.కోట్ల 50 లక్షలు మరమ్మతులకు ఖర్చు చేసి చేతులు దులుపుకుందన్నారు.అయితే తూతూ మంత్రంగా మరమ్మతులు చేపట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. రూ.3 కోట్ల 50 లక్షల నిధులు దుర్వినియోగంపై తక్షణం పారదర్శకంగా, సమగ్రంగా విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తమ బతుకులు మారాలని గత్యంతరం లేని పరిస్థితులలో చావో రేవో తేల్చుకోవడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా మేలుకొని ప్రాజెక్టును పునర్ నిర్మించాలని డిమాండ్ చేశారు.పాదయాత్రకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఊహించని వరదతో 2024 జూలైలో పెద్ద వాగు ప్రాజెక్టు గండిపడటం వలన కమ్మరిగూడెం, అల్లూరి నగర్, మేడేపల్లి,మద్ది గట్ల,పాత పూచి రాల,వసంతవాడ,ఉదయ్ నగర్ తదితరు అనేక గ్రామాలలో వరద బీభత్సం సృష్టించిందన్నారు.

ఆయా గ్రామాలలోని ప్రజలు కట్టుబట్టలతో మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత భారీ నష్టం జరిగినా కూటమి ప్రభుత్వం వారికి న్యాయం చేయలేదని విమర్శించారు. రెక్కల కష్టంపై కూడగట్టుకున్న సంపాదనను ఒక్కసారిగా వరద రూపంలో కొట్టుకుపోవడంతో ఆయా కుటుంబాలు ఆర్థికంగా చిన్న భిన్నం అయ్యాయని, వ్యవసాయ భూములలో ఇసుక మేటలు వేసి నేటికీ ఆయా భూములలో పంటలు పండే పరిస్థితి లేదన్నారు. పెద్దవాగు ప్రాజెక్టు తెగి సృష్టించిన వరద బీభత్సానికి వందల కుటుంబాలు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నా ప్రభుత్వాలు వారికి న్యాయం చేయకపోవడం దురదృష్టకరం అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాజెక్టు పునర్నిర్మాణం చేయడంతో పాటు నష్టపోయిన బాధితులకు పరిహారం ఇవ్వాలని లేకుంటే భవిష్యత్తులో తమ పోరాటాల ద్వారా ప్రభుత్వాలకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. పాదయాత్ర అనంతరం వేలేరుపాడు తహసీల్దార్ ఉదయ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ పాదయాత్రలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, సిపిఐ వేలేరుపాడు, కుక్కునూరు, జంగారెడ్డిగూడెం,ద్వారకాతిరుమల, మండల కార్యదర్శులు బాడిశ రాము, కొన్నే లక్ష్మయ్య, జంపన వెంకటరమణ రాజు,గోలిమే బాలయేసు, జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టా ప్రసాద్,జిల్లా సమితి సభ్యులు కూరాకుల బాబురావు, సన్నేపల్లి సాయిబాబా భేతి కిషోర్ కొప్పుల నాగరాజు ,సిపిఐ అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి సలీం, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఐటియుసి నర్రాటి ప్రసాద్ నాయకులు బంధం నాగేశ్వరావు బంధం అర్జున్ మడివి కామయ్య బంధం రమాదేవి సోడే ప్రసాద్ గంగాల గంగరాజు కాకా ముత్యాలరావు మడకం విజయ్ కుమార్ విలీన మండలాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌కు విశేష స్పందన ప్రజా సమస్యల స్వీకరణ..!

- ఎమ్మెల్యే కాకర్ల సురేష్
- ప్రజలకు చేరువగా పాలన అందించాలనేదే లక్ష్యం - పారదర్శకతతో పని చేయాలని అధికారులకు పిలుపు...!
- వింజమూరు, కలిగిరి, కొండాపురం, జలదంకి మండలాల ప్రజలు భారీగా హాజరు..!



నెల్లూరు, ( ఉదయగిరి),
ఏప్రిల్ 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

వింజమూరు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం నందు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ప్రజలకు మరింత సమీపంగా పాలన అందించాలనే లక్ష్యంతో ప్రజాదర్బార్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమం ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినిపించి, వాటికి తక్షణ పరిష్కారం చూపించే దిశగా ఒక సమగ్ర వేదికగా నిలిచింది.

ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసిల్దారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, నీటిపారుదల శాఖ ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, డిఆర్డిఏ సిబ్బంది మరియు ఇతర సంబంధిత విభాగాల అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించారు. వివిధ శాఖల సమన్వయంతో సమస్యల పరిష్కారం వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

వింజమూరు, కలిగిరి, కొండాపురం మరియు జలదంకి మండలాలకు చెందిన నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కి సమర్పించారు. ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించిన కాకర్ల సురేష్ , సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే స్పందించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రధాన ధ్యేయం" అని పేర్కొంటూ, ప్రతి అధికారి బాధ్యతతో, పారదర్శకంగా పనిచేసి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తేనే ప్రజల సమస్యలకు సమగ్ర పరిష్కారం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గరగా ఉంటూ, వారి అవసరాలు, సమస్యలు తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలనే సంకల్పాన్ని మరోసారి ప్రతిబింబించింది. ప్రజల నుంచి కూడా ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందనీ తెలిపారు.

H.O. Mobile : 9494184136
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# 8వ జాతీయ పోషణ పక్వాడ్ అవగాహన సదస్సు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 17



ఏలూరు జిల్లా భీమడోలు మండలం ఎంఎం పురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎనిమిదవ జాతీయ పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అందులో భాగంగా స్థానికంగా లభించే ఆహార పదార్థాలు, చిరుధాన్యాలు ప్రదర్శించారు.పిల్లలు తీసుకోవలసిన ఆహారం, తీసుకోకూడని ఆహారం గురించి వివరించారు.జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలు శరీరంలో చిన్న వయసు నుండే అలసరు, ఊబకాయం, బీపీలు, షుగర్లు, గుండె సమస్యలు ,జీర్ణక్రియ సమస్యలు వస్తాయన్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు తాజా ఆకుకూరలు, పండ్లు గుడ్లు, పాలు దీనితోపాటు వేసవి కాలంలో శరీరానికి కావాల్సినంత నీరు అదనంగా తీసుకోవాలని శరీరానికి చల్లదనాన్ని కలిగించి వేడిని తగ్గించే ద్రావకాలు నిమ్మరసం ,సబ్జా గింజలు మజ్జిగ , సహజ సిద్ధమైన పానీయాలు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు, కూల్ డ్రింక్స్ వద్దు కొబ్బరి నీరు ముద్దు అని పిల్లలకు, తల్లిదండ్రులకు వివరించారు. గ్రామ సచివాలయ మహిళ పోలీసు పి లక్ష్మీ సుజనా మాట్లాడుతూ... మీ గ్రామ ప్రజలు ఎవరైనా చిన్న పిల్లల్ని పనిలో పెట్టుకున్నట్లయితే వెంటనే 1098 నెంబర్కి ఫోన్ చేయవలసిందిగా కోరారు. మైనర్లకు వివాహం జరిగితే ఆ వివాహం చట్టరీత్యా చెల్లదు. వివాహం జరిపించిన వారు వివాహం చేసుకున్న వ్యక్తులు మరియు వివాహానికి హాజరైన వారు కూడా చట్టరిత్యా శిక్షించబడతారన్నారు. సెల్ ఫోన్స్ విపరీతంగా పిల్లలకి అలవాటు చేయడం వల్ల చిన్నప్పటి నుంచే కంటి సంబంధ వ్యాధులు రావడంతో పాటు చిన్న వయసులోనే కళ్లద్దాలు ఉపయోగించవలసి వస్తుందన్నారు. ఇటువంటి అలవాటు ఉన్న పిల్లలు తోటి విద్యార్థినీ విద్యార్థులతో కలవలేరు. మానసికంగా ఒంటరితనం ఫీల్ అవుతారు కనుక సాధ్యమైనంత వరకు సెల్ఫోన్ చూడకుండా తగ్గించి తోటి పిల్లలతో చక్కగా మాట్లాడే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఏఎన్ఎం అరుణాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హేమలత, సుజాత, ధనలక్ష్మి ,అపర్ణ బేబమ్మ, ఆశా వర్కర్లు , గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సంబరాలు కన్నా సామాజిక సేవే మిన్న ..!


## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

జనసముద్రంన్యూస్, మాచర్ల , ఏప్రిల్ 17 ;



పల్నాడు జిల్లా లోని మాచర్ల నియోజకవర్గ వ్యాప్తంగా నేడు అనగా 18.4.2026 అనగా శనివారం జరుగబోయే తన జన్మదిన వేడుకలపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన జన్మదినం సందర్భంగా కూటమి పార్టీల శ్రేణులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు వేడుకలకు చేసే ఖర్చును సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించాలని కోరారు. వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాలకు ఎవరి శక్తికొలది వారు నిత్యవసర సరుకులు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆర్భాటాలను వీడి, సహృదయంతో పేద కుటుంబాలకు, విద్యార్థులకు సహాయంగా నిలవాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారానే తనకు నిజమైన ఆశీస్సులు, శుభాకాంక్షలు అందించినట్లుగా భావిస్తానని ఆయన పేర్కొన్నారు. అలానే దైవదర్శనం నిమిత్తం రెండు రోజులు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ఆయన చెప్పారు.

# దానవుల చేతుల్లో ప్రభుత్వ భూములు





జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,ఏప్రిల్18,

సర్వోదయ ఆధ్వర్యంలో భూదాన ఉద్యమం జరిగి నేటికి 75ఏళ్లు పూర్తయ్యాయి అని ఆంధ్రప్రదేశ్ సర్వోదయ అధ్యక్షులు నీలం రాంబాబు నాయుడు చెప్పారు,,1951లో ఆచార్య వినోభ భావే గారి ఆధ్వర్యంలో ప్రారంభమైన భూదాన్ ఉద్యమంలో ఆచార్య వినోభాభావే గారి పాద యాత్ర ద్వారా ,భూ భిక్షాటన,,ద్వారా సేకరించిన భూములను ఎందరో పేదలకు భూమి లేని రైతులకు పంచడం జరిగిందని ఇంకా కొన్ని వేల ఎకరాల భూములు 2తెలుగు రాష్ట్రాల్లో ,భూ దానవుల చేతుల్లో ఉన్నాయి అని చెప్పారు,,ఇప్పటి కైన ప్రభుత్వాలు ఆ భూముల్ని గుర్తించి భూమిలేని పేద ప్రజలకు పంచలని చెప్పారు,,

# ఏఐటియుసి రాష్ట్ర 18వ మహాసభలను జయప్రదం చేయండి :

## జిల్లా ప్రధాన కార్యదర్శి :కాసా రాంబాబు

జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, ఏప్రిల్ 17;





పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ.. ఈనెల తిరుపతి నగరంలో 26,.27,.28,29 తేదీలలో జరగనున్న రాష్ట్ర మహాసభలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపైన సమరసింహాలై పోరాటాలకి సిద్ధం కావాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహా సభలకి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అమర్జిత్ కౌర్ ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, ఏఐటీయూసీ జాతీయ నాయకులు జి. ఓబులేసు, ఆదినారాయణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. రవీంద్రనాథ్, పి.హరినాద్ రెడ్డి తదితరులు హాజరుకానున్నారు. ర్యాలీని, బహిరంగ సభని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్, ఏఐటియుసి నాయకులు సిహెచ్ నాగేశ్వరావు, సాంబ, శీను తదితరులు పాల్గొన్నారు .

# కాళీపట్నంలో"పోషణ పక్వాడా"కార్యక్రమం



మొగల్తూరు ఏప్రిల్ 17 జనసముద్రం జిల్లా ప్రతినిధి ధనుంజయ్

కాళిపట్నం సచివాలయం పరిధిలో కాళిపట్నం అంగన్వాడి కేంద్రం నందు సి. డి. పి. వో. బి. ఊర్మిళ ఆదేశాలు మేరకు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐసీడీస్ సూపెర్వైసర్ ఎమ్. శ్రీదేవి మాట్లాడుతూ ఇంటి వంట తయారీ యొక్క ప్రాముఖ్యత, స్థానికంగా దొరికే వస్తువులతో బొమ్మలు తయారీ, జంక్ ఫుడ్ వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు గురించి, పెద్దలు, పిల్లలు టీవీ లకు, సెల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని సూచించారు. తల్లి తండ్రులు, కుటుంబ పెద్దలు పిల్లలకు సమయం కేటాయించి ఇంటా, బయట ఆటలు ఆడించాలని దీనివల్ల మానసిక, శారీరక ఆరోగ్యం బావుంటుందని వచ్చిన వారందరికీ అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ యాజమాన్యం, గ్రామ పెద్దలు, తల్లులు, కిషోర బాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడి పిలుస్తోందిలికార్యక్రమం

**కుక్కునూరు 17 ఏప్రిల్ 2026,**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

కుకునూరు మండలం పరిధిలో గోమ్ముగూడెం, ఉప్పరమదిగట్ల రామచంద్రపురం గ్రామాల్లో ప్రభుత్వ బడి పిలుస్తుంది అనే కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఇంటికి తిరిగి పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ బడిలో చదువుకుంటే ఎన్నో ఉపయోగాలు అని తెలియజేస్తున్నారు
ప్రభుత్వ బడి పిలుస్తోంది 2026 – కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లకు ప్రచార చేస్తున్న ఉపాధ్యాయులు
నాణ్యమైన విద్య, ఆధునిక వసతులతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పుడే మీ పిల్లల అడ్మిషన్లను ఖరారు చేసుకోండి!
5 ఏళ్లు నిండిన అంగన్‌వాడీ పిల్లలు.
5వ తరగతి పూర్తి చేసి 6వ తరగతిలోకి వెళ్లే విద్యార్థులు.
ప్రైవేట్ స్కూల్స్ నుండి ప్రభుత్వ స్కూల్స్‌లోకి మారాలనుకునే వారు.
బడి బయట ఉన్న పిల్లలు మరియు డ్రాపౌట్స్.
ప్రభుత్వపాఠశాలల్లో లభించే అద్భుత ప్రయోజనాలు:








పి పి 1 నుండి 10వ తరగతి వరకు పూర్తి ఉచితం.
ఇంగ్లీష్ మీడియం అన్ని స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంలో బోధన.
అర్హతగల ఉపాధ్యాయులు అత్యున్నత శిక్షణ పొందిన టీచర్ల ద్వారా విద్యా బోధన.
**సంక్షేమ పథకాలు**
ఉచిత యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ మరియు నాణ్యమైన మధ్యాహ్న భోజనం.
**డిజిటల్ విద్య:** ఐ ఎఫ్ పి ప్యానెల్స్, వర్చువల్ క్లాస్ రూమ్స్ మరియు ఇంటర్నెట్ సౌకర్యం.
రవాణా 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉండే వారికి రవాణా సదుపాయం.
ఆటపాటలు విశాలమైన ఆట స్థలాలు, యోగా మరియు క్రీడలకు ప్రాధాన్యత.
**మన బడి - మన గర్వం!**
నేడే మీ సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించండి.
మీ బిడ్డలను బావి భారత పౌరుడిగా తీర్చిదిద్దు తాము అంటూ ప్రచారం చేయటం జరిగితున్నది
ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు లక్ష్మీ ప్రసన్న, రాధ,చినబాబు, పద్మావతి, మెర్సి, వీరాంజనేయులు, సెల్వరాజ్, రూపేంద్ర, దుర్గాప్రసాద్, ఎస్తేర్ రాణి విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ భాగస్వామ్యం పై స్థానిక స్థాయి ఆందోళనలు

**- కూటమి పార్టీకి పని చేసి అవమానాలు భరిస్తూ కూడా, ఆత్మాభిమానం చంపుకోలేక పార్టీలోనే కొనసాగుతున్న జనసేన నాయకులు**
**- జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ అధికార ప్రతినిధి నక్షత్ర ప్రసాదరావు**



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఏప్రిల్ 17;**
మాచర్ల నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ కార్యక్రమాలు జనసేన పార్టీకి సంబంధించిన పార్టీ నాయకుల భాగస్వామ్యం, మరియు స్థానిక స్థాయిలో ఆహ్వానాల విషయంలో సరైన సమన్వయం లేకపోవడం పట్ల కార్యకర్తలు మరియు కొందరు స్థానిక నాయకుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అధికారంవచ్చిందన్నఆనందమే కానీ, అడుగడుగునా జనసేన పార్టీకి మాచర్ల నియోజకవర్గంలో, ముఖ్యంగా మాచర్ల పట్టణంలో అవమానాలు ఎదుర్కొవాల్సిన పరిస్థితి లోకి జనసేన పార్టీ ని దిగజార్చారు.
పార్టీ శ్రేణులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్ని కార్యక్రమాల్లో జనసేన నాయకులకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోగా, కనీసం ఆహ్వానాలు అందకపోవడం వల్ల, పార్టీ మనుగడ పై ప్రభావంపడుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితి కొనసాగితే, నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలోపేతం పై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు. 2024 ఎన్నికల్లో జనసేన పార్టీలో కీలకంగా పనిచేసిన నాయకులు పార్టీకి పని చేసి కూడా ఆత్మాభిమానం చంపుకోలేక పార్టీలోనే కొనసాగుతూ కూటమి ప్రభుత్వ కార్యక్రమాల్లో స్తబ్దత గా ఉండిపోవాల్సి వచ్చింది. కూటమి ప్రభుత్వంలో ప్రథమంలో ఉన్న తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకత్వాన్ని నిర్వీర్యం చేసే ఆలోచనలో భాగంగా, ముఖ్యంగా మాచర్ల పట్టణంలో ఏ ప్రభుత్వ కార్యక్రమం జరిగినా, జనసేన నాయకులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విస్మరించి, జనసేన పార్టీలో ఎటువంటి ప్రాధాన్యత లేని ప్రజలలో కనీస గుర్తింపు లేని, సాధారణ కార్యకర్తలను తన చుట్టూ తిరిగే నలుగురిని పిలిచి, వారే జనసేన పార్టీ అని, జనసేన పార్టీకి సరైన నాయకులు లేరు అనే సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తున్న చర్యలు, జనసేన పార్టీకి మంచివి కాదు. పార్టీ మనుగడకు ముప్పు అని పట్టణ తెలుగుదేశం అధ్యక్షునికి పలుమార్లు తెలియజేసినా కూడా, అదే పందా కొనసాగించడం వెనుక జనసేన పార్టీని మాచర్ల పట్టణంలో నిర్వీర్యం చేస్తున్నారనిజనసేన పార్టీ నాయకులు భావిస్తున్నారు. ఇకనైనా ఇటువంటి చర్యలు మానుకొని కూటమి ప్రభుత్వకార్యక్రమాలకు, జనసేన పార్టీ నాయకులను భాగస్వామ్యులుగా చేసుకొని, పార్టీ బలోపేతానికి తోడ్పడాలని, జనసేన పార్టీకి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, అవకాశాలు కల్పించాలని, కూటమి ప్రభుత్వం అంటే కేవలం తెలుగుదేశం పార్టీనే కాదు, జనసేన, మరియు బీజేపి పార్టీలు కూడా ఉన్నాయని, తెలుసుకోవాలని కోరుతున్నారు.
జనసేన పార్టీ బలమైన ప్రజాసేవా లక్ష్యాలతో పనిచేస్తున్న నేపథ్యంలో, కూటమి భాగస్వామ్య ధర్మాన్ని పాటిస్తూ అన్ని స్థాయిల్లో సమన్వయం, పరస్పర గౌరవం సహకారం, మరిన్ని అవకాశాలు అవసరమని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.
ఈ అంశాన్ని సంబంధిత పార్టీ, మరియు కూటమి నాయకత్వం గంభీరంగా పరిశీలించి, స్థానిక స్థాయిలో, సమన్వయాన్ని మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు, వకీల్ సాబ్ బత్తుల బాబురావు, షేక్ అబ్దుల్ షరీఫ్, (జనసేన సాధక్), సంచులు శ్రీనివాసరావు, అరిగెల వెంకయ్య, మల్లిఖార్జునరావు, బత్తుల శివ, గోగుల అనిల్, చరక వెంకటేశ్వర్లు, కొమర రమణయ్య, మరియు జనసేన కార్యకర్తలు తెలియజేస్తున్నారు.

# ప్రజాస్వామ్యంపై ఢీ లిమిటేషన్ పేరు మీద కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్ష దాడి చేస్తుంది
## విజయవాడ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వల్లూరు భార్గవ్

**విజయవాడ జనసముద్రం ప్రతినిధి**
ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల సంఘాన్ని, న్యాయ వ్యవస్థను, మీడియా పై పరోక్ష దాడి చేస్తూ బిజెపి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని విజయవాడ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వల్లూరు భార్గవ్ అన్నారు. డీ లిమిటేషన్ పేరు మీద కేంద్ర ప్రభుత్వం బిల్లు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం ఇక నుండి స్వతంత్ర వ్యవస్థలపై ప్రత్యక్ష దాడులు చేయడానికి అని విమర్శించారు. డీలిమిటేషన్ బిల్లు తీసుకొచ్చి రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదిస్తే దేశంలో ప్రజాస్వామ్యం అంతమైన వ్యాఖ్యానించారు.
కేవలం నరేంద్ర మోడీ, అమిత్ షా కుటిల రాజకీయం మరోసారి ఢీ లిమిటేషన్ వేదికగా బయటపడిందన్నారు.
ముగ్గురు సభ్యుల పునర్విభజన కమిషన్ రాష్ట్రాల తలరాతనం నిర్ణయిస్తారా అంటూ ప్రశ్నించారు.
**మహిళా రిజర్వేషన్ బిల్లును స్వాగతిస్తూ**
స్థానిక ఎన్నికల్లో సైతం మహిళలకి రిజర్వేషన్ ఇవ్వాలని
గతంలో కాంగ్రెస్ ప్రధానమంత్రిగా పనిచేసిన రాజీవ్



గాంధీ హయాంలో ఈ బిల్లు తీసుకువచ్చారని విజయవాడ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వల్లూరు భార్గవ్ తెలిపారు తర్వాత. తర్వాత మహిళా రిజర్వేషన్ బిల్లు కాంగ్రెస్ ప్రధానమంత్రిగా ఉన్న పీవీ నరసింహారావు హయంలో ఆమోదం పొందిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రత్యేకంగా మహిళా రిజర్వేషన్ బిల్లు భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమవుతుంది అని దేశ ప్రధాని నరేంద్ర మోడీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మహిళలను మోసగించేందుకు బిజెపి ప్రభుత్వం ఇస్తున్న ఎత్తుగడ అని మహిళలు అందరికీ విషయం అర్థమైందని తెలిపారు. మహిళాబఌ రిజర్వేషన్ బిల్లు పేరు మీద ఢీ లిమిటేషన్ బిల్లు తీసుకురావాలన్నదే కేంద్ర ప్రభుత్వం యొక్క కుయుక్తి అని తెలిపారు.
అస్సాం, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాలలో గందరగోళంగా కేంద్రం నియోజకవర్గాల పునర్విభజన
అస్సాం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల్లో ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమకు అనుకూలంగా అస్తవ్యస్తంగా నియోజకవర్గం పునర్విభజన చేసిందని విజయవాడ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వల్లూరు భార్గవ్ అన్నారు. ప్రస్తుతం ఆ రాష్ట్రాల్లో ఉన్న పాలకులు అధికారులు సైతం నియోజకవర్గాల పునర్విభజన చూసి విస్మయం అందినట్లు తెలిపారు. ప్రజలకు ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేకుండా చేసి నియోజకవర్గాలను పునరుగా చేసి అక్కడ ఉన్న స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇదే తరహా గందరగోళాన్ని నియోజకవర్గాల పునర్విభజన పేరుమీద దేశంలోని అన్ని రాష్ట్రాలపై రుద్దాలని కేంద్ర ప్రభుత్వం ఢీ లిమిటేషన్ పేరు మీద చేస్తున్న అప్రజాస్వామిక విధానాలను కచ్చితంగా ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని పిలుపునిచ్చారు.

# బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా విధింపు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**సిరిపురం మధుకర్ ఏప్రిల్ 17,2026:**
భీమారం గ్రామపంచాయతీ పరిధిలో ఎవరైనా వ్యక్తులు బహిరంగంగా చెత్త వేస్తే జరిమానా విధించడం జరుగుతుందని భీమారం గ్రామపంచాయతీ కార్యదర్శి పెద్దల మల్లేష్ తెలిపారు, శుక్రవారం రోజున భీమారం బస్టాండ్ వద్ద గల ఊర చెరువు కట్ట పై గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చెత్త బహిరంగ ప్రదేశాలలో వేయకూడదని బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో13 వార్డు సభ్యులు కోట రవి, 4 వార్డు సభ్యులు పూసాల కిరణ్ బాబు, కాంగ్రెస్ నాయకులు పున్నం చంద్, శ్రీనివాస్, పాల్గొన్నారు



# నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు:
## జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం పట్ల హర్షం

**అమరావతి: జన సముద్రం ప్రతినిధి సురేష్**





తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను గన్నవరం ఎమ్మెల్యే మరియు ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లిలోని లోకేష్ నివాసానికి వెళ్లిన ఆయన, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని కొనియాడారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని మరింత శక్తివంతమైన రాజకీయ పక్షంగా తీర్చిదిద్దడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు టీడీపీ ద్వారా 1289 మంది ఎమ్మెల్యేలు, 149 మంది లోక్‌సభ సభ్యులు దేశానికి ప్రాతినిధ్యం వహించారని, 9 మంది కేంద్ర మంత్రులు, వందల సంఖ్యలో రాష్ట్ర మంత్రులు, రాజ్యసభ మరియు శాసనమండలి సభ్యులను అలానే అనేక మంది ప్రజా నాయకులను దేశానికి అందించిన విశిష్ట గౌరవం తెలుగుదేశం పార్టీదే అని అన్నారు. దేశ ప్రధానుల, రాష్ట్రపతి ఎంపికలోనూ, అలాగే లోక్‌సభ స్పీకర్, గవర్నర్ పదవుల భర్తీలోనూ టిడిపి కీలక పాత్ర పోషించిన చరిత్ర ఉందని పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు గారి మహత్తర దూరదృష్టితో 44 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఈ ఉద్యమాన్ని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తన క్రమశిక్షణ, విజన్‌తో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లారని యార్లగడ్డ తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర బడ్జెట్‌ను 10 రెట్లు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడు గారిదేనని ఆయన గుర్తు చేశారు. అంకితభావంతో శ్రమించే కార్యకర్తలే టిడిపికి అసలైన బలమని, అలాంటి గొప్ప వారసత్వం మరియు విలువలున్న పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్ బాధ్యతలు స్వీకరించడం ఒక గౌరవప్రదమైన మైలురాయి అని ఆయన అభివర్ణించారు. లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరిన్ని కొత్త శిఖరాలను అధిరోహించాలని యార్లగడ్డ వెంకట్రావు ఆకాంక్షించారు.

# జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి : సీడీపీఓ జహారానా



**రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 17**
రామాపురం, శుక్రవారం: ప్యాకెట్లలో లభించే జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి, పోషకాలు గల ఆహారం తీసుకోవాలని లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ సీడీపీఓ జహారానా సూచించారు. మండలంలోని చిట్లూరు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో "పోషిత్ భారత్ జంక్ ఫుడ్ రహిత సమాజం" పోషణ పథవాడా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,
ముందుగా తయారు చేసి ప్యాక్ చేసిన జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల పిల్లల్లో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలని సూచించారు. ముఖ్యంగా బాలింతలు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు వంటి పోషకాహారాలు తీసుకోవాలన్నారు.
పిల్లలలో మెదడు చురుకుదనం పెరగడంతో పాటు శారీరక, మానసిక అభివృద్ధికి పోషకాహారం ఎంతో ఉపయోగపడుతుందని ఆమె వివరించారు.
ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత రెడ్డి, రెడ్స్ ఎన్‌జీవో ప్రతినిధి శివ నాగేశ్వరమ్మ, చిట్లూరు పంచాయతీకి చెందిన అంగన్వాడీ టీచర్లు, బాలింతలు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారిచే నేడు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు.

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం ఏప్రిల్.17.**
మండలంలోని వేమవరంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారిచే శనివారం ఉచిత నేత్ర వైద్య పరీక్షలను నిర్వహించనున్నట్లు డెప్యూటీ తహసీల్దార్, ఆ గ్రామ ప్రత్యేకాధికారి జె.రత్నకుమారి, గ్రామ కార్యదర్శి పామర్తి దుర్గా నాగ మల్లేశ్వరరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సీఈసీ అనుమకొండ దుర్గాభవాని వైద్య బందంచే వైద్య పరీక్షలు చేయనున్నట్లు పేర్కొన్నారు.



# కటకం వెంకటేశ్వర్లు భౌతిక కాయాన్ని సందర్శించి, కుటుంబానికి ధైర్యం చెప్పిన యాగంటి



**జనసముద్రంన్యూస్, దుర్గి, ఏప్రిల్ 17;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు, జిల్లా మాజీ కార్యదర్శి, టీడీపీ పార్టీ విధేయుడు, అన్న నందమూరి తారకరామారావు అభిమాని కటకం వెంకటేశ్వర్లు అలియాస్ టఎ్ర అబ్బాయిఊ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాచర్ల టీడీపీ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు వారి భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాగంటి ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అండగా ఉంటుంది అని చెప్పి, వారి కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో యాగంటి మల్లిఖార్జునరావు తోపాటు సింగ్ నాగేశ్వరావు , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిక్క కొండలు , దుర్గాకుల ప్రసాద్ రావు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిన్నంశెట్టి కృష్ణ, దుర్గి నాయకులు కటకం గోపాల్, బిజెపి నాయకులు వెలిదండి శ్రీను, సొసైటీ ప్రెసిడెంట్ కటకం రామారావు, టిడిపి సీనియర్ నాయకులు గాలి శ్రీనివాసరావు, మాగులూరి నారయ్య గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలో రాష్ట్ర మూడవ ర్యాంక్ విద్యార్థినికి సన్మానం

**జన సముద్రం న్యూస్, కోహెడ, ఏప్రిల్ 17: (కోహెడ ప్రసాదరావు)**
సిద్దిపేట జిల్లా కోహెడ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటర్ పరీక్షలో రాష్ట్రస్థాయి మూడో ర్యాంక్ సాధించిన విద్యార్థిని సన్మానించారు. ప్రతినెల అమావాస్య రోజున జరిపే సమావేశంలో భాగంగా శుక్రవారం జరిగిన సమావేశములో కోహెడ మండల ఆర్యవైశ్య సంఘ సభ్యుడు యాంసాని వీరేశం ప్రథమ కూతురు కు ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కోహెడ మండల గౌరవాధ్యక్షుడు నీల రవీందర్ చేతుల మీదుగా అమ్మాయిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఇట్టి సన్మాన కార్యక్రమంలో అధ్యక్షుడు కాపర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఉత్తునూరు తిరుపతి, కోశాధికారి యాంసాని చంద్రశేఖర్, గౌరవ సలహాదారుడు కొండూరు లక్ష్మీనారాయణ, పి ఆర్ ఓ నీల వెంకటేశం, జిల్లా నాయకులు గుండా మల్లేశం, చౌక్కారపు శ్రీనివాస్ జిల్లా రాజేశం మల్యాల చంద్రశేఖర్, మల్యాల కరుణాకర్, మల్యాల చంద్రశేఖర్, కాచం సతీష్ , సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# మెయిల్ వారిచే రూ.70వేల గేదెల యూనిట్ చేయూత



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.17.

బంగారు కుటుంబాల మార్గదర్శులు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేతలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్ధికసాయంతో పీ4 ప్రాజెక్ట్‌లో భాగంగా శుక్రవారం గేదెల యూనిట్‌ను అందించారు. మెయిల్ కంపెనీ, ఏపీఎంఏఎస్ సహకారంతో శేరీ దగ్గుమిల్లి సచివాలయ పరిధిలోని కట్టవానిచెరువు గ్రామంలో లబ్ధిదారురాలు కాగిత పద్మకు రూ.70వేల విలువైన గేదెల యూనిట్‌ను జీవనోపాధిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.జగదీష్, బంగారు మిత్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ బంగారు కుటుంబానికి ఆనంద క్షణాలుగా నిలిచింది.

# యాప్‌తో ఉపాధి కూలీల హాజరు వేగవంతం.



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం ఏప్రిల్.17.

యాప్ ద్వారా జాతీయ ఉపాధి హామి పథకంలోని కూలీల హాజరు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ తెలిపారు.
మండలంలోని పురిటిపాడు గ్రామంలో పర్యటించిన ఆయన ఉపాధి పనులను తనిఖీ చేసి, హాజరు నమోదు యాప్‌లను పరిశీలించారు. గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంకులను కూడా తనిఖీ చేసి, నీటి శుద్ధి కోసం క్రమం తప్పకుండా క్లోరినేషన్ నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఆ గ్రామ సర్పంచి కాగిత నరేంద్ర, సిబ్బంది ఉన్నారు.

# ఒంటిమిట్ట సిఐగా పి.వెంకటేశ్వర్లు

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 17:

ఒంటిమిట్ట సిఐగా పి వెంకటేశ్వరులను నియమిస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. సిఐ వెంకటేశ్వర్లను అన్నమయ్య జిల్లా నుండి ఇక్కడికి బదిలీ చేశారు ఒంటిమిట్ట సీఐగా శ్రీహరిని బదిలీని రద్దు చేసిన విషయం తెలిసిందే.

# పోలేపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
# యువకుడు మృతి మరొకరికి తీవ్ర గాయాలు





చింతపల్లి, ఏప్రిల్ 17: జన సముద్రం న్యూస్ ప్రతినిధి

చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ సమీపంలో శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్నగర్ పట్టణానికి చెందిన సూర్య గిరిధర్ గౌడ్ తన స్నేహితుడు అవినాష్‌తో కలిసి కొండమల్లేపల్లి నుంచి హైదరాబాద్‌కు షిఫ్ట్ డిజైర్ కారులో వెళుతుండగా హైదరాబాద్ నాగార్జునసాగర్ జాతీయ రహదారిపై పోలేపల్లి రాంనగర్ వద్ద ఎదురుగా వచ్చిన టీఎన్ 04 ఏఆర్ 2372 నంబర్ గల లారీ అతివేగంగా, అజాగ్రత్తగా నడిపిస్తూ వచ్చి వారి కారును బలంగా ఢీకొట్టడంతో సూర్య గిరిధర్ గౌడ్ తీవ్ర గాయాలతో ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, అవినాష్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన అవినాష్‌ను మాల్ పట్టణంలోని లైఫ్ స్టార్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతనికి చికిత్స కొనసాగుతోంది.
ఈ ప్రమాదానికి కారణమైన లారీ తమిళనాడు రాష్ట్రానికి చెందినదిగా పోలీసులు గుర్తించారు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# వీరవల్లి గ్రామంలో మమతల పందిరి సేవా సమితి
# చలివేంద్రం ప్రారంభం గ్రామ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి





గన్నవరం జన సముద్రం ప్రతినిధి సురేష్

కృష్ణా జిల్లా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో ఏప్రిల్ 16న “మమతల పందిరి సేవా సమితి” ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభమైంది. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలకు తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా ఏ ఎన్ ఎం కమల కుమారి, ఆశా కార్యకర్తల బృందం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ద్వారా గ్రామ ప్రజలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం విశేషం. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశంతో తీసుకున్న ఈ చర్య ప్రశంసనీయంగా నిలిచింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ యువ నాయకులు యార్లగడ్డ సతీష్ గారు మాట్లాడుతూ వీరవల్లి గ్రామంలో మమతల పందిరి సేవా సమితి ఆధ్వర్యంలో గత నాలుగు సవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్న ఈ చలివేంద్రం ఎంతో అభినందనీయం అని పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే ఆలోచనతో చేపట్టిన ఈ కార్యక్రమం నిజంగా ఆదర్శప్రాయంగా నిలుస్తోందన్నారు. ప్రత్యేకంగా ఏ ఎన్ ఎమ్ కమల కుమారి, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ పాల్గొని ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం సేవా భావానికి నిదర్శనం అన్నారు.
ఇలాంటి కార్యక్రమాలు గ్రామ స్థాయిలో ఆరోగ్య చైతన్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి అని అన్నారు. మమతల పందిరి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు లంక రమేష్ తీసుకున్న ఈ మంచి ప్రయత్నం ఇతర గ్రామాలకు కూడా ప్రేరణ కావాలి అని గ్రామ ప్రజలు, పాదచారులు, వాహనదారులకు దాహార్తి తీర్చే విధంగా ఉన్న ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు నా పూర్తి సహకారం ఉంటుంది అని అన్నారు. మమతల పందిరి సేవా సమితి వ్యవస్థాపకుడు లంక రమేష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం మమతల పందిరి ద్వారా కొనసాగిస్తామని తెలిపారు అలాగే మమతల పందిరి సేవ సమితి నిర్వహిస్తున్న ఈ చలివేంద్రం కొనసాగిన అన్ని రోజుల్లో ఉచితంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఇతర అతిథులుగా టీడీపీ బాపులపాడు మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, గుండపనేని బుజ్జి, డీసీ ఛైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, వీరవల్లి సహకార బ్యాంకు ప్రెసిడెంట్ కలపాల నాని బాబు ,లంక అజయ్, లంక సురేంద్ర మోహన్ బెనర్జీ కలపాల రాజబాబు అమృతపల్లి సూర్యనారాయణ, పిల్ల రామారావు, మండాది రవీంద్ర, మోర్ల కనకారావు హాజరై ప్రసంగించగా, ఈ కార్యక్రమం లో మమతల పందిరి గ్రూప్ అడ్మిన్ రాధిక నాయుడు, రత్న బబులు, పునుకొల్లు తేజ, లంక ఉపేంద్ర ఏ ఎన్ ఎం కమల కుమారి, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని మమతల పందిరి సేవలను కొనియాడారు

# మహిళా సాధికారతే లక్ష్యం: ఎమ్మెల్యే మద్దిపాటి చొరవతో
# డ్వాక్రా మహిళలకు భారీగా ఉపాధి అవకాశాలు.







జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 17 ద్వారకాతిరుమల ప్రతినిధి.

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చొరవతో ద్వారకాతిరుమల మండలంలో డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలపై వెలుగు ఏపీఎం అరవిందమ్మ ప్రకటన ద్వారా శుక్రవారం తెలిపారు.మహిళా సాధికారతే లక్ష్యం: ఎమ్మెల్యే దిశానిర్దేశంలో వెలుగు పథకాలుద్వారకాతిరుమల మండలంలోని డ్వాక్రా మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అనేక ఉపాధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెలుగు ఏపీఎం మ. అరవిందమ్మ తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు మహిళలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ఈ పథకాల ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు.

**అభివృద్ధి కార్యక్రమాలు:**

జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ: ఎం. నాగులపల్లి గ్రామంలో యూనియన్ బ్యాంక్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో 30 మంది మహిళలకు 13 రోజుల పాటు జ్యూట్ బ్యాగ్ తయారీపై శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.
పిండివంటలతయారీయూనిట్: ఎం. నాగులపల్లిలోనే ఐదుగురు మహిళలకు రూ. 10 లక్షల వ్యయంతో పిండివంటల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేశారు.
నారాయణపురంలో జ్యూట్ యూనిట్: నారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలో ఒక జ్యూట్ బ్యాగ్ తయారీ యూనిట్‌ను స్థాపించారు.
మిల్లెట్ హౌస్‌లు: కోడిగూడెం మరియు ఐ.ఎస్. రాఘవపురం గ్రామాల్లో ఒక్కొక్కటి రూ. 1 లక్ష విలువ గల రెండు మిల్లెట్ హౌస్‌లను అందుబాటులోకి తీసుకువచ్చారు.

**అరకు కాఫీ షాప్:**

తిమ్మాపురం గ్రామంలో ద్వారకాతిరుమల ప్రధాన రహదారిపై ఏలూరు జిల్లాలోనే మొట్టమొదటి అరకు కాఫీ షాపును రూ. 6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేశారు. దీనిని త్వరలోనే ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రారంభించనున్నారు.
మహిళా వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ధ్యేయం: మండలంలోని ఏ గ్రామంలోనైనా మహిళలు ఉపాధి పొందాలనుకుంటే వారికి శిక్షణ ఇప్పించి, వెలుగు డిపార్ట్మెంట్ ద్వారా రుణాలు అందిస్తామని ఏపీఎం తెలిపారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చాలనే ఎమ్మెల్యే సంకల్పానికి జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ అధికారి టి. విజయలక్ష్మి పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు. మహిళల అభివృద్ధికి అండగా ఉంటున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకి, రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరికి మండల సమాఖ్య, సీసీలు, సీఏలు,డ్వాక్రా మహిళల తరఫున ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# జాబ్ మేళాలో 107 మందికి ఉద్యోగాలు
# అపాయింట్మెంట్ లెటర్లు అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

నిరుద్యోగయువతకుఉపాధిఅవకాశాలుకల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం బర్రింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాను ఆయన ఘనంగా ప్రారంభించారు.
ఈ జాబ్ మేళాలో మొత్తం 205 మంది అభ్యర్థులు పాల్గొనగా, వివిధ ప్రైవేట్ సంస్థలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో107మందిఅభ్యర్థులుఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా అపాయింట్మెంట్ లెటర్లు అందజేశారు.
ఈ సందర్భంగా ఎంపికైన యువత ఆనందం వ్యక్తం చేస్తూఎమ్మెల్యేకుహృదయపూర్వకకృతజ్ఞతలుతెలిపారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామీణ ప్రాంత యువతకు కూడా సమాన అవకాశాలు అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి జాబ్ మేళాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.ప్రతి యువకుడు తన ప్రతిభను మెరుగుపరుచుకొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను యువత ఉపయోగించుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ డిస్టిక్ ప్లేస్మెంట్ కే ప్రవీణ్ ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, డిటి పెద్దరాజు, ఏపిఎం, ఏపిడి, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, బుచ్చిరాజు, నాలి శ్రీనివాస్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి మద్ద తేజ, దుగ్గిన శ్రీనివాస్, చిర్రి కృష్ణయ్య, మన్నీడి సాయిబాబా, గురజాల వెంకటేశ్వరరావు, పదం వెంకటకృష్ణతో పాటు వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి,
# భీమారం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన ఉద్యోగులు,




జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 17,2026:

ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల, పెండింగ్ సమస్యలనురాష్ట్రప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున భీమారం మండల తహసిల్దార్ ఎం. సదానందం కు ప్రభుత్వ ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు,
ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం భీమారం మండల అధ్యక్షులు దుర్గం చందు, మాట్లాడుతూ 2023 జూన్ నుండి పి ఆర్ సి ని అమలు చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి, అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 5 డి ఏ లను, రిటైర్మెంట్ ప్రయోజనాలు, పెన్షనర్ల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు,
ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు, మహేష్, రవీంద్ర చారి, విజయ్, పాల్గొన్నారు

# గూడ్స్ వాహనాల్లో ప్రయాణాలకు నో చెప్పిన పోలీసులు

- ఎమ్మిగనూరు పోలీసులు ప్రత్యేక అవగాహన ప్రజలు తప్పనిసరిగా పాటించాలి
- ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి
- ఎమ్మిగనూరు పోలీస్ వారి మంచి రోడ్డు భద్రతా ఆలోచనలు, సూచనలను పాటించండి
- మీ ప్రాణాలను మిరే రక్షణ చేసుకోండి సురక్షితంగా గమ్యం చేరండి




**జనసముద్రం ఎమ్మిగనూరూ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 17**

గూడ్స్ వాహనాల్లో ప్రజలు ప్రయాణించడం ప్రమాదకరమని కర్నూలు జిల్లా పోలీసులు హెచ్చరించారు. ఇటీవల చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ఈ విషయంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

పోలీసుల ప్రకారం గూడ్స్ వాహనాలు సరుకు రవాణా కోసం మాత్రమే ఉపయోగించాల్సి ఉండగా, కొంతమంది వాటిలో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని వెల్లడించారు. ముఖ్యంగా ట్రాక్టర్లు, లారీలు, బొలెరో వంటి వాహనాల్లో ప్రయాణించడం ప్రాణాలకు ముప్పుగా మారుతుందని సూచించారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. నియమాలను ఉల్లంఘించినవారికి భారీజరిమానాలు విధించడంతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశముందని పేర్కొన్నారు. అవసరమైతే డ్రైవర్లపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయబడతాయని తెలిపారు.

ప్రత్యామ్నాయాలు ఉపయోగించాలి ప్రజలు ప్రయాణాలకు బస్సులు, కార్లు వంటి సరైన వాహనాలనుమాత్రమేఉపయోగించాలనిసూచించారు . ఆర్టీసీ బస్సులు లేదా ఇతర ప్రయాణ వాహనాలు వినియోగించడంసురక్షితమనిపోలీసులు పేర్కొన్నారు.

ప్రజలకు సూచనలు గూడ్స్ వాహనాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూప్రయాణించవద్దు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి కుటుంబ సభ్యులను కూడా జాగ్రత్తగా ఉండమని సూచించాలి

పోలీసుల హెచ్చరిక "మీ ప్రాణం విలువైనది ప్రమాదకరమైన ప్రయాణాలను మానండి" అని కర్నూలు జిల్లా పోలీసులు స్పష్టం చేశారు.

# మానవత్వం చాటుకున్న సుజాతనగర్ ఎస్సై రమాదేవి

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్:17**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**



ఉబ్బునపల్లి ప్రసాద్ సుజాతనగర్ మండలం లో మతిస్థిమితం లేని వ్యక్తిని అన్నం ఫౌండేషన్ వారికి అప్పగించిన సుజాతనగర్ పోలీస్ గత వారం రోజుల నుంచి సుజాతనగర్ వేపలగడ్డ గ్రామంలో ఒక గుర్తు తెలియని 60 సంవత్సరాల వయస్సు గల మగ వ్యక్తి తెల్లటి మీసాలు గడ్డం కలిగి ఉండి తెలుపు రంగు పైజామా ఆకుపచ్చని రంగు హాఫ్ ఫాంట్ వేసుకొని తిరుగుతూ కనిపించగా శుక్రవారం 17.04.2026 న సుజాతనగర్ ఎస్సై రమాదేవి తన సిబ్బంది తో ఆ వ్యక్తిని వివరాలు అడగగా అతని పేరు తుమ్మ భాస్కరరావు గాను అతనిది కోనాయిపాలెం గ్రామం నందిగామ మండలం ఎన్టీఆర్ జిల్లా ఆంధ్రప్రదేశ్ అని చెప్పడం జరిగింది ఇ వ్యక్తి ప్రస్తుతం మతిస్థిమితం సరిగా లేని వ్యక్తిగా కనిపిస్తున్నాడు ఇట్టి వ్యక్తి గురించి నందిగామ దగ్గర ఉన్న కొనాయిపాలెం గ్రామంలో విచారించగా ఈ వ్యక్తి ఆ గ్రామానికి చెందినవాడు కాదని తెలిసింది అనంతరం ఆ వ్యక్తిని ఎస్సై పోలీస్ స్టేషన్కు తీసుకుని వచ్చి అతనికి కొత్త దుస్తులు కొనిపెట్టి అతని సంరక్షణ కోసం అతనిని ఖమ్మం కు చెందిన అన్నం ఫౌండేషన్ వారికి అప్పగించడం జరిగింది ఇట్టి వ్యక్తి గురించిఎవరికైనా ఏమైనా వివరాలు తెలిసినట్లయితే సుజాతనగర్ పోలీసు వారికి సమాచారం ఇవ్వవలసిందిగా సుజాతనగర్ ఎస్సై రమాదేవి కోరారు




# లోక్సభలో మహిళలను మరొకసారి వంచించినందుకు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసిన మహిళలు,



**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 17 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

లోక్సభలో జరిగినఓటింగ్ లో మహిళలను ఓడించిన కొందరు పురుష మరియు కొద్దిమంది మహిళ ఎంపీలు. థిస్ ఈజ్ వెరీ బ్యాడ్. సిట్యు వేషన్.

ఈ విధంగా మహిళలను మరొకసారి వంచించినందుకు, మహిళలు, మహిళా అభిమానులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

# కటికల బాలకృష్ణ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

## చలివేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి






**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఏప్రిల్ 17;**

వేసవికాలం లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో తన సొంత నిధులతో పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ చలివేంద్రాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తన చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 17**



కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామం లో వర్కాల లక్ష్మమ్మ మరణించడం జరిగింది మృతి చెందిన కుటుంబాన్ని కి బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోరేటి శ్రీనివాసులు, గొడుగు భానుచందర్, తాళ్ల సురేష్ గౌడ్, వర్కాల దేవయ్య, బొమ్మరోని చంద్రయ్య, వార్డ్ మెంబర్ పేరే కృష్ణయ్య , పరశురాములు, వెంకటరత్నం, సిహెచ్ నరసింహ, బచలగూర మల్లయ్య, వర్కాల వీరయ్య, దేవయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు,

# నిజాయితీ గల పోలీస్ అధికారిపై కక్ష సాధింపులు!

## ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ



**ఎల్కతుర్తి ఏప్రిల్ 17,(జనసముద్రం)**

ఎల్కతుర్తి మండలంలోని నిజాయితీ గల దళిత పోలీస్ అధికారిపై కొంతమంది నాయకులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న చర్యలను ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్కతుర్తి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ నిరుపేదలకు అండగా నిలుస్తూ ఏ సమస్యతో తన వద్దకు వచ్చిన వారినైనా చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను ఓపికగా వింటారని తెలిపారు.న్యాయం పక్షాన నిలిచి పేద ప్రజలకు సహాయం చేస్తూ కుటుంబ సభ్యుల్లా వ్యవహరిస్తూ అనేక సమస్యలను సామరస్యంగా పరిష్కరించారని అన్నారు.అలాగే నేటి యువతను సన్మార్గంలో నడిపించేందుకు ప్రవీణ్ కుమార్ పలు చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు.కానీ మండలంలోని కొంతమంది నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడి నిజాయితీగా పనిచేస్తున్న దళిత అధికారులను లక్ష్యంగా చేసుకోవడందురదృష్ట కరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటువంటి చర్యల వల్ల దళిత అధికారులు బలైపోవడం బాధాకరమని అన్నారు

# ద్వారక తిరుమలలో ఘనంగా గ్రామ కూటమి సమావేశం: ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు అభినందనల జల్లు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 17 ద్వారకాతిరుమల.**



ద్వారకాతిరుమలస్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు ద్వారక తిరుమల గ్రామ కూటమి సమావేశం శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోపాలపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజి, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ హాజరయ్యారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్ గా నియమితులైన సందర్భంగా కూటమి నాయకులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ద్వారక తిరుమల గ్రామ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేసినందుకు వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యేకి గ్రామ కూటమి నాయకులందరూ ఎల్లవేళలా అండగా ఉండాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.

నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులకు సత్కారం

ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆశీస్సులతో ద్వారక తిరుమల వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమితులైన కంపసాటి నాగసీత రామకృష్ణని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో

ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు కంపసాటి నాగసీత రామకృష్ణ ,గ్రామ బిజెపి అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు, గ్రామ టీడీపీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళ రావు,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు గోరంట్ల చంద్రశేఖర్, నరం త్రిమూర్తులు గ్రామ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram